# ప్రతిపల్లెలో ఎర్రజెండా రెపరెపలాడాలి

- సమస్యలులేని గ్రామాలుగా తీర్చిదిద్దుకుందాం
- గ్రామీణ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- కూనంనేని సమక్షం చిమ్మాతండా గ్రామం నుంచి 60 కుటుంబాలు సిపిఐలో చేరిక

3వ పేజీలో...




సూర్య దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...




సోమవారం16, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు




## నిబంధనలన్నీ తూచ్..

- లైసెన్స్ ఒకరిది...అమ్మేది ఇంకొకరు
- నిబంధనలన్నీ కాగితాలకే పరిమితమా?
- తప్పే కొద్ది తప్పులు.. కప్పిపుచ్చుకునేందుకు అగచాట్లు
- వెలుగులోకి వస్తున్న అగ్రో సేవా కేంద్ర అక్రమాలు

2వ పేజీలో...

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:- ధనార్జనే ధ్యేయంగా కనీస విషయ పరిజ్ఞానం లేకున్నా వారు అమ్మినదే ఎరువులు, పురుగుమందులు.కనీస అర్హత లేకపోయినా ఎరువుల శాస్త్రీయ నామాలు తెలియకున్న ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రైతులకు కష్టాన్ని కాచేస్తున్న రైతు అగ్రో సేవా కేంద్రం పై తవ్వే కొద్ది తప్పులు,అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.రైతులు తెలిపిన వివరాల ప్రకారం గత ప్రభుత్వ హయాంలో మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన ఓ సీనియర్ బిఆర్ఎస్ నేత సహకారంతో సుమారు పది సంవత్సరాల క్రితం నుంచి ఖమ్మంలో నివాసం ఉంటూ బైపాస్ రోడ్డులోని ఓ కార్పొరేట్ కళాశాల సంబంధించిన బ్రాంచ్ కు ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి సర్టిఫికెట్లను ఉపయోగించి సుమారు ఐదు సంవత్సరాల క్రితం రైతు అగ్రో సేవా కేంద్రానికి అనుమతులను తీసుకున్నారని అంటున్నారు.

## వ్యవసాయానికి సాంకేతికతను పరిచయం చేద్దాం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- పర్యావరణాన్ని రక్షిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించాలని, రసాయన ఉత్పత్తులకు దూరంగా సేంద్రీయ పంటల వైపు రైతులు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. ఆదివారం ప్రకాశం స్టేడియంలో సోమ, మంగళవారాల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి వ్యవసాయ అనుబంధ శాఖల ప్రదర్శన స్టాళ్లను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమా నికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతున్నారని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆయా శాఖ అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలన్నారు.

2లో

## గుంతల మాయం, గుండెల్లో భయం

- రోడ్లన్నీ గోతుల మయం.. వాహనదారుల్లో భయం
- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న జనం
- రోడ్లను బాగు చేయండి స్థానికులు, వాహనాదారులు





ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ : ముదిగొండ నుంచి ఖమ్మం వెళ్లే దారిలో రోడ్లు గుంతలమయమైంది. రోడ్డు మొత్తం అడుగడుగునా గుంతలు పడటంతో ఈ మార్గం వెంట వెళ్లాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి మండల కేంద్రానికి ప్రతిరోజు వెళ్లే అధికారులు, ప్రజా ప్రతినిధులు గుంతలను తప్పించుకొని పోవడం తప్ప, మరమ్మత్తులు చేసిన దాఖలు లేవు. ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనాలు ఈ రహదారిపై తిరుగుతుంటాయి. గుంత వద్ద ద్విచక్ర వాహనాలు పల్టీ కొడుతున్నాయి. ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారిన గుంతల పరిస్థితి ఇంతేనా అని పలువురు వాపోతున్నారు.

2వ పేజీలో...

## పోలీసులకు చిక్కకుండా సరికొత్త మార్గాల్లో స్మగ్లింగ్

- అంబులెన్సు లో రూ. 2 కోట్ల విలువైన గంజాయి తరలింపు..
- మార్గమధ్యంలో కొత్తగూడెం వద్ద అంబులెన్స్ టైర్ పంక్చర్
- పోలీసులకు సమాచారం ఇచ్చిన యువకులు
- అదుపులో తీసుకున్న 2 టౌన్ పోలీసులు...
- వాహనాన్ని సీజ్ చేసి విషయాన్ని గోప్యంగా ఉంచి డ్రైవర్ ను విచారిస్తున్న పోలీసులు



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్న కానీ అక్రమార్కులు మాత్రం కొత్త పద్ధతుల్లో ఎవరికీ అనుమానం రాకుండా గంజాయి తరలిస్తూనారు. తాజాగా జరిగిన సంఘటన అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. పుష్పాను తలపించేలా అంబులెన్స్ లో గంజాయి రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులకు చిక్కకుండా సరికొత్త మార్గాల్లో స్మగ్లింగ్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్న వారి గుట్టు రట్టు అయింది. పుష్పా సినిమా సీన్లను తలదన్నేలా ఖతర్నాక్ ప్లాన్లు చేసి మరి బోర్డర్ దాటిద్దామని అనుకున్నారేమో కానీ ఎట్టకేలకు దొరికిపోయారు. తాజాగా అంబులెన్స్ లో గంజాయి తరలింపునకు తెరలేపిన కేటుగాళ్లు.. చతికిల పడ్డారు.

2వ పేజీలో...

# నిబంధనలన్నీ తూచ్..

మొదటి పేజీ తరువాయి

అంతటితో ఆగకుండా సంబంధిత శాఖా జిల్లా స్థాయి అధికారులతో ఆర్థిక బంధాలను ఏర్పరచుకున్నారో ఏమోగానీ జిల్లాలోని ఏ రైతు సేవా కేంద్రానికి దిగుబడి కానంత యూరియాను మార్క్ఫెడ్ ద్వారా దిగుమతి చేసుకొని, రైతులకు ఎంఆర్పి రేట్లకు విక్రయిస్తే లాభాలు తక్కువ వస్తాయనీ భావించి ఓ ఫెర్టిలైజర్ షాప్ ద్వారానే కాకుండా ప్రైవేట్ వాహనాల ద్వారా ఇతర మండలాలకు అధిక ధరలకు సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనీ రైతులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ నిబంధన ప్రకారం డిగ్రీ అర్హత,బిఎస్సి అగ్రికల్చర్ రసాయన శాస్త్ర అర్హత సాధించిన వారికి మాత్రమే ఎరువులు,విత్తనాలు ఇతర రసాయనిక మందుల దుకాణాల నిర్వహణకు అనుమతి ఉంటుంది.ఎవరు సర్టిఫికెట్ ద్వారా లైసెన్స్ పొందారో వారే టెక్నికల్ పర్సన్ గా దుకాణాల్లో ఉండి రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది.దుకాణాల తనిఖీ సమయంలో టెక్నికల్ పర్సన్ లేకుండా విక్రయాలు జరిపితే శిక్ష 6ఏ యాక్ట్ కింద కేసు నమోదు చేయవచ్చు.కానీ ఈ అగ్రో రైతు సేవ కేంద్రంలో మాత్రం సొమ్ము ఒకరిది సోకొకరిది అన్నట్టుగా సర్టిఫికెట్ కలిగిన వ్యక్తి ఎక్కడో ఉంటాడు.ఇక్కడ కనీసం పదవ తరగతి పాస్ కాని వారు కూడా దుకాణాన్ని నిర్వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.అయినా సంబంధిత శాఖ అధికారి చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావట్లేదని రైతులు వాపోతున్నారు.అంతేకాకుండా యూరియా బస్తా రూ.265 విక్రయించాల్సి ఉండగా రూ.290–300 వరకూ అధిక ధరలకు విక్రయించడమే కాకుండా ఎరువులు అమ్ముతున్న డీలర్ బిల్లుపై ఒక రేటు వేస్తూ దాని వెనకాల మరో ధరను వేస్తున్నారని వారంటున్నారు.అధిక ధరలకు ఎరువుల విక్రయాలు జరుగుతున్న విషయం వ్యవసాయ శాఖ అధికారికి ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం శూన్యమని రైతులు తమ గోడును వెళ్లవుచ్చుతున్నారు.ఇక్కడ కనీసం స్టాక్ బోర్డు ఖాళీగా ఉంటుందని ఆరోపిస్తున్నారు.ఏ రైతుకైనా ఎరువులు విక్రయాలు జరపాలంటే తప్పనిసరిగా పాయింట్ ఆఫ్ సేల్ (పివోఎస్) యంత్రం ద్వారా ఎరువులు విక్రయించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే.ఈ యంత్రాల ద్వారా అమ్మితేనే కేంద్రం నేరుగా నగదు బదిలీ విధానంతో కంపెనీలకు రాయితీలను జమ చేయనుంది.వ్యవసాయ శాఖ అధికారి తనిఖీ చేసినప్పుడు అక్కడ ఉన్న నిల్వలు పీవోఎస్ యంత్రంలో కనిపించే నిల్వలతో సరిపోవాలి.తేడాలుంటే వెంటనే లైసెన్సు రద్దు చేసే అధికారం ఉంది.ఎరువులు కొన్న రైతుకు తప్ప నిసరిగా వెంటనే రశీదు ఇవ్వాల్సి ఉంటుంది.ఎరువులు విక్రయిస్తే తప్పని సరిగా రైతు వేలిముద్ర,ఆధార్ నెంబర్ను పివోఎస్ మిషన్లో అప్డేట్ చేయాల్సి ఉంటుంది.కానీ ఈ అగ్రోస్ రైతు సేవ కేంద్రం నడుపుతున్న వ్యక్తి మాత్రం గ్రామంలో తనకు అనుకూలమైన వారికి ఇంటికి పివోఎస్ యంత్రంతో వెళ్లి మరి కుటుంబ సభ్యులు,వేలి ముద్రలు,ఆధార్ కార్డులను అప్లోడ్ చేయడానికే ఒక మనిషిని ఏర్పాటు చేసుకున్నారని రైతులంటున్నారు.గ్రామంలో ఉన్న అగ్రో రైతు సేవ కేంద్రాన్ని రాజకీయ,ఆర్థిక పలుకుబడి ఉన్న ఓ ఫెర్టిలైజర్ షాప్ యజమాని నడిపిస్తున్నాడని సంబంధిత శాఖ అధికారికి తెలిసిన చర్యలు తీసుకోకపోవడమే కాకుండా, అదే ఫెర్టిలైజర్ షాపులో కూర్చొని అగ్రో సేవా కేంద్రానికి షోకాజ్ ఇచ్చారంటే వారి మధ్య ఉన్న ఆర్థిక బంధం ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చని రైతులంటున్నారు.అగ్రో రైతు సేవా కేంద్రం తో పాటు మరో ఫెర్టిలైజర్ షాప్ మీద కూడా ఆరోపణలు వస్తే ఒక్కళ్ళకే షోకాజు ఇవ్వటం అంతుచిక్కని ప్రశ్నగా మారిందని వారు అంటున్నారు.మండలంలో ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సంబంధిత శాఖ అధికారికి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉన్న రైతు అగ్రో సేవా కేంద్రంలో ఏం జరుగుతుందో ఎవరో ఫిర్యాదు చేస్తే గాని తెలియలేదంటే నమ్మశక్యంగా లేదని వారు అంటున్నారు.గత కొన్ని ఏండ్లుగా అక్రమ మార్గంలో రైతుల కష్టాన్ని కాజేస్తున్న అక్రమార్కులపై కనీసం ఇప్పుడైనా సంబంధిత శాఖ అధికారులు తీసుకుంటున్న జీతానికైనా విలువ ఇచ్చి లోతుగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

# గుంతల మాయం, గుండెల్లో భయం

మొదటి పేజీ తరువాయి

గుంతల మయంగా మారి అస్తవ్యస్తంగా తయారయ్యే. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు ఇంకా పూర్తిగా దెబ్బతిని మరింత అధ్వానంగా మారడంతో రోడ్డుపై ప్రయాణించాలంటేనే వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎంత మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకోవడంలేదని చెబుతున్నారు.ఈ రోడ్డుపై ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉన్నతాధికారులు స్పందించి గుంతల మయంగా మారిన రోడ్లను బాగు చేయాలని ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

# వ్యవసాయానికి సాంకేతికతను పరిచయం చేద్దాం

మొదటి పేజీ తరువాయి

ప్రత్యక్షంగా వ్యవసాయ దాని అనుబంధ సంస్థలైన పాడి పరిశ్రమ, మత్స్యశాఖలు పాల్గొంటున్నప్పటికీ మిగిలిన శాఖ అధికారులు కూడా తోడ్పాటును అందించాలన్నారు. ఇలాంటి సాంకేతిక ప్రదర్శనలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా నిర్వహించడం శుభసూచకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, టౌన్ సిఐ కరుణాకర్, జిల్లా జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ ఏఓ లు, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దు




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** నేడు నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 16వ తేదీ సోమవారం మిలాద్ ఉన్ నబి పండుగ ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. అధికారులు అందుబాటులో ఉండరని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కలెక్టరేట్ కు రావొద్దని కలెక్టర్ పేర్కొన్నారు.

# పోలీసులకు చిక్కకుండా సరికొత్త మార్గాల్లో స్మగ్లింగ్

ఏఓబీ నుంచి తమిళనాడుకు అంబులెన్స్ లో గంజాయి తరలిస్తుండగా మార్గమధ్యంలో కొత్తగూడెం వద్ద అంబులెన్స్ టైర్ పంక్చర్ ఐయింది. అంబులెన్స్ డ్రైవర్ సాయం కోరడంతో టైర్ మార్చేందుకు స్థానిక యువత సాయం చేసేందుకు ముందు కొచ్చారు. అనుమానంతో ఓ యువకుడు అంబులెన్స్ బ్యాక్ డోర్ ఓపెన్ చేసి చూడగా అంబులెన్స్ వెనుక భాగంలో ప్యాకింగ్ చేసిన గంజాయ్ ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించాడు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పోలీసులకు సమాచారం అందించారు.

**అంబులెన్సు లో రూ. 2 కోట్ల విలువైన గంజాయి తరలింపు..**

ఏఓబీ నుండి తమిళనాడుకు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న సందర్భంలో ఈ ఘటన జరిగింది. పుష్ప సినిమాలో మాదిరిగా వాహనానానికి ప్రత్యేక ఏర్పాటు చేసుకుని గంజాయి రవాణా చేస్తే, అదే ఇన్సిపిరేషన్ గా తీసుకుని అంబులెన్స్లంజాయి ప్యాకెట్లను ప్యాకింగ్ చేసి ప్రత్యేక ఏర్పాట్లను చేసుకుని చేసుకున్నారు. సైరన్ వేసుకుని పేషంట్ను సీరియస్ గా ఉందని నమ్మిస్తూ అంబులెన్స్లో తరలిస్తున్నగంజాయిని అదే వాహనం టైరు పంఛర్ కావడంతో పోలిసులకు పట్టుబడిందని దాని విలువ దాదాపు రూ.2 కోట్లకు పైగా ఉంటుందని సమాచారం.. కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం జాతీయ రహదారి సింగరేణి బిల్డింగ్ ఆఫీస్ ఎదురుగా శనివారం అర్ధరాత్రి జరిగింది. అప్పటి దాకా బాగానే వచ్చిన అంబులెన్స్ శనివారం అర్ధరాత్రి రామవరం జాతీయ రహదారిపై టైరు పంచర్ కావడంతో ఆగిపోయింది.. అయ్యో పాపం అని సహాయం చేద్దామని వచ్చిన యువకులకు అందులో గంజాయి ఉండటంతో షాక్కు గురయ్యారు. యువకులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి డ్రైవర్తో పాటు గంజాయి ఉన్న అంబులెన్స్ను రామవరంలోని టూటౌన్ పోలీసు స్టేషన్కు తరలించారు. అంబులెన్స్టై రు పంచర్ కావడం. అదే సమయంలో అక్కడ స్థానికంగా ఉన్న యువకులు కొందరు వచ్చి, టైర్ పంచర్ చేసి తిరిగి టైర్ను అమర్చామని, ..వాహనం వెళ్లేందుకు డ్రైవర్సిద్ధమవుతుండగా అనుమానం వచ్చి అంబులెన్స్ లోపల డోర్ తెరవమన్నామని పేర్కొన్నారు..ఎంతకి డోర్ తెరవకపోవడంతో మేమే లాగి చూసామని యువకులు ప్రజాప్రతినిధుల సహకారంతో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్కు ఫోన్లో సమాచారం అందించామని తెలిపారు. సమాచారం అందుకున్న కొత్తగూడెం టూటౌన్ సీఐ రమేష్ కుమార్ అంబులెన్స్ వద్దకు చేరుకున్నారు. డ్రైవర్తో పాటు అంబులెన్స్ ను పోలీసు స్టేషన్కు తరలించారు. పట్టుబడిన గంజాయి విలువ దాదాపుగా రూ.2కోట్లకుపైగా ఉంటుందని గంజాయిని ఏఓబి నుండి తమిళనాడుకు అక్రమంగా తరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై కొత్తగూడెం టూటౌన్ సీఐ రమేష్ కుమార్ ను వివరణ కోరగా అంబులెన్స్లోని గంజాయిని అక్రమ రవాణాపై విచారిస్తున్నామని తెలిపారు.

# నిర్లక్ష్యంగా వాహనం నడిపి వ్యక్తి మృతి..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనాన్ని నడిపి అదుపుతప్పి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మొద్దులగూడెం క్రాస్ రోడ్డు వద్ద శనివారం అర్ధరాత్రి జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని నల్లకుంట గ్రామానికి చెందిన పూకే ఏసు రాజు నల్లకుంట నుండి మొద్దుల గూడెం గ్రామం వైపు అతిగా మద్యం సేవించి వెళుతుండటంతో ఎటు వెళుతున్నాడో తెలియని పరిస్థితులలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపై జారి పడటం జరిగింది. తలకు తీవ్ర గాయమై అధిక రక్తస్రావం అవటంతో అటువైపు వెళుతున్న ఒక వ్యక్తి యేసు రాజు సెల్ నుండి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడి తమ్ముడు ఊరికే వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# అక్రమంగా నిలువ ఉంచిన 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**ఇద్దరిపై కేసు నమోదు**





**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** అక్రమంగా నిలువ ఉంచి తరలించేందుకు సిద్ధంగా ఉన్న సుమారు 20 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ ఆర్ ఐ నిక్కిలి వెంకటేశ్వర్లు పట్టుకున్నారు. సంఘటన వివరాలను విలేకరులకు వెల్లడించారు. జూలూరుపాడు కు చెందిన కొమ్మిన్ని నాగేశ్వరావు, కొత్తగూడెం కూలి లైన్ కు చెందిన దొడ్డి కిరణ్ అనే వ్యక్తులు మండలంలోని వివిధ గ్రామాల ప్రజల వద్ద నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని వెంగన్నపాలెం శివారున ఉన్న కోళ్ల ఫారంలో నిలువ ఉంచారని తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున ఆటోలో ప్రజా పంపిణీ బియ్యాన్ని తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో వెళ్లి కోళ్ల ఫారంలో పరిశీలించగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న సుమారు 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించడం జరిగిందన్నారు. రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటో, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ ఆర్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిలువ ఉంచినా,తరలించే ప్రయత్నం చేసినా వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## జగదాంబ సెంటర్ శ్రీరామాలయంలో పూజలు అందుకుంటున్న మహాగణపతి




అన్నప్రసాదాన్ని వితరణ చేసిన ఆలయ కమిటీ చైర్మన్ భోగ నంద కిషోర్ దంపతులు

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక జగదంబ సెంటర్ శ్రీరామాలయంలో మొట్టమొదటిసారిగా విగ్నేశ్వరుని నవరాత్రుల పూజలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ భోగ నందకిషోర్ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం నాడు అన్నప్రసాదాన్ని భక్తజనుల కు అందజేశారు. వినాయక చవితి పండుగ ప్రారంభం నాటి నుండి ఆలయ పూజారి శ్రీమాన్ సంతోష్ శర్మ ఆధ్వర్యంలో గణనాథుడు ఘనంగా పూజలు అందుకుంటు న్నాడు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నందకిషోర్ మాట్లాడుతూ ఈనెల 17న జరిగే గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. కాబట్టి బస్తీలోని (8 అవార్డు) భక్తజనులు,యువతీ, యువకులు పెద్ద ఎత్తున సాంప్రదాయక దుస్తుల్లో స్వామివారి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని నందకిషోర్ కోరారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కేశగాని రంగయ్య, శనిగారపు లక్ష్మణ్, బెదదం శ్రీనివాస్, బెదిదం రాందాస్, కోయ నాగయ్య, మోహన్ రావు, ఎస్ శ్రీనివాస్, అల్లాదుర్గం హరి, వంశీ, లోకేష్, బి అఖిల్, గవ్వల శ్రీకాంత్, రంజిత్, ఆనంద్, కే సాయి, ఆర్ రమేష్, బి అరవింద్, యాకూబ్, సిహెచ్ చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌జిటిఎఫ్ జెండాను ఆవిష్కరించిన ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్

పెండింగ్‌డి ఎ పిఆర్సి లను వెంటనే ఇవ్వాలని డిమాండ్



**ఇల్లందు, సూర్య( మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఫెడరేషన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ డి ఎ, పి ఆర్ సి ని వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టి ఎస్ టి టి ఎఫ్ జిల్లా కమిటీ నాయకులు భూక్య శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యోగ ఉపాధ్యాయుల పాత్ర అమోఘమైనదని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కూడా ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని అన్నారు. టీఎస్.టిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం అనతి కాలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఉన్న సంఘాలకు దీటుగా ఈ రాష్ట్రంలో అనేక సమస్యల పరిష్కారం, ఏజెన్సీ గిరిజన ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కాపాడుకుంటూ సామాజిక స్పృహతో ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్, అతిథిగా సేవాలాల్ సేన వ్యవస్థాపకులు.డి.ప్రేమ్ చంద్ నాయక్, రాష్ట్ర నాయకులు శోభన్, హాతీరాం, రత్నాకర్,జిల్లా గౌరవ అధ్యక్షులు బి.శంకర్,వి.రమేష్ బాబు,జిల్లా ప్రధాన కార్యకార్శి.వర్కింగ్‌ప్రెసిడెంట్,బన్సీలాల్,కోశాధికారియం.బాలు, మురళి, రవి, సురేష్, రాంజీ, పూల్ సింగ్, గోపి, రాంకిషన్, సక్రాం, అప్పరావు, సుధాకర్ వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపల్లెలో ఎర్రజెండా రెపరెపలాడాలి






**సమస్యలులేని గ్రామాలుగా తీర్చిదిద్దుకుందాం**

**గ్రామీణ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**

**కూనంనేని సమక్షం చిమ్మాతండా గ్రామం నుంచి 60 కుటుంబాలు సిపిఐలో చేరిక**

**సుజాతనగర్ :** పల్లెప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి జరుగుతోందని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు నిరంతర కృషి జరుగుతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. సుజాతనగర్ మండలంలోని పాత అంజనాపురం గ్రామపంచాయతీ చిమ్మాతండాలో కూనంనేని సమక్షంలో 60 కుటుంబాలకు చెందినవారు సిపిఐలో చేరారు. వీరికి కూనంనేనితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటుచేసిన గ్రామస్థాయి సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి గ్రామాన్ని అభిరుద్ధివైపు ఉరకలు వేయిస్తానని, రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి జాగురుతోందన్నారు. ప్రతి పల్లెలో ఎర్ర జెండా రెపలాడటం ఖాయమని, నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు ప్రజలకు సేవలందించడం ద్వారా పార్టీని మరింత విస్తరించాలని సూచించారు. కాగా గ్రామానికి చెందిన బోడ రమేష్, అజ్మీర కళ్యాణ్, సీతారాం, అమ్ము, భూక్యా రమేష్, తేజావత్ రాజేష్, వెంకటేష్, బానోత్ కుమార్, హజ్జి తదితరు 60 కుటుంబాలు సీపీఐలో చేరినవారిలో వున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్య దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, మండల నాయకులు తాళ్లూరి పాపారావు, పొదిల శ్రీనివాస్, ధర్మారావు, కొమారి కృష్ణ, మల్లేష్, గోపి, భాగం రామ్మోహనరావు, బండి రమేష్, చిన్న కృష్ణ, ఊకే నాగేశ్వర్ రావు, బాలు, సురేష్, పోటు వెంకటేశ్వర్ రావు, జాన్ విక్టర్, తోట శ్రీను పాల్గొన్నారు.

## భద్రతపై అవగాహనా కల్పించిన జి.యం ఆనంద్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా వర్క్ షాప్ నందు నిర్వహించిన ప్రత్యేక భద్రత పై జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ కార్మికులకు అవగాహన కల్పించారు. ఆదివారం నాడు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిఎం మాట్లాడుతూ ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులకు భద్రత, రక్షణ సూత్రాలపై అవగాహనా కల్పిస్తూ, ఉత్తమ రక్షణ సూత్రాలను పాటిస్తూ మంచి పనితీరు కనబరిచిన ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. అదే విధంగా వర్క్ షాప్ ఉద్యోగులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలపై స్పందిస్తూ త్వరితగతిన నివారించుటకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు ఎవరైనా తమ నిర్వహిస్తున్న విధులకు ఆటంకం కలిగించినట్లితే వారిపై చట్ట పరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉద్యోగులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వర్క్ షాప్ ఇన్ ఛార్జ్ నాగరాజు నాయక్. ఇంజనీర్ వీరునాయక్, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిపిఎం, ఆధ్వర్యంలో అరుణ తార సీతారాం ఏచూరి సంతాప సభలు



**ఇల్లందుటౌన్,సూర్య, (మేజర్ న్యూస్)–** సీతారాం ఏచూరి సంతాప సభలు స్థానిక 13వ నంబర్ బస్తీ, వినోబా భావే కాలని దేవులపల్లి యాకయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ డిల్లీ జేఎన్యూ, సీపీఎం కేంద్ర కార్యాలయం ఏ కే గోపాలన్ భవన్ ల లో ఏచూరి భౌతిక కాయానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నేత సోనియా గాంధీ, ఇతర పార్టీల నేతలు,సిపిఎం పార్టీ శ్రేణులు, కేరళ,తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు ఘనంగా నివాళులు అర్పించారు. ఇప్పటి వరకు ఇంత ఆదరణ ఏ నేతకుకు దొరకలేదని ఆయన అన్నారు. ఏచూరి మరణం సీపీఎం, వామ పక్ష పార్టీ లకు తీరని లోటు అని అన్నారు.ఏచూరి ప్రపంచ మేధావిగా పేరు గాంచిన గొప్ప వ్యక్తి అని అన్నారు.బతికున్నంత కాలం కష్టజీవులకోసం పనిచేసిన ఆయన మేధస్సు ఆగిపోయిందని మరణించాక ఆయన భౌతిక కాయం వైద్య విద్యార్థుల ప్రయోగ శాలలకు అంకితమైందన్నారు. జీవిగా ఉన్న విగత జీవిగా మారిన సమాజానికి అర్పితమైన జీవితం ఆయనది అన్నారు.అనంతరం నాటి వీర తెలంగాణ రైతాంగ పోరాట యోధులు చరిత్రను గుర్తు చేశారు.నాడు జమిందార్ జాగీరు దారు, దేశ్ ముఖ్,నైజాము సర్కారు కు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ చేసిన పోరాటాన్ని, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య,చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం,షోయబుల్లా ఖాన్ లు నైజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాడినఘట్టాన్ని,10 లక్షల ఎకరాల భూమిని దొరల చేతి లో నుండి లాక్కొని పేదలకు పంచిన ఘనత ను బోధిస్తూ ప్రజలను చైతన్య పరిచిన దిగ్గజం సీతారామ ఏచూరి అని అన్నారు.ఈ క్రమంలోనే 3500 మంది కార్యకర్తలను పోగొట్టు కున్న చరిత్ర సీపీఎం పార్టీ ది అన్నారు. కే మరియా,ఆలేటి కిరణ్ కుమార్ల అధ్యక్షత వహించిన ఏ సభలలో తాళ్లూరి కృష్ణ,మన్యం మోహన్ రావు, ఆలేటి సంధ్య,మునిగంటి లక్ష్మీ, కదారి వెంకటమ్మ, వారంగంటి రాజమొగిలి,దేవులపల్లిసోమలక్ష్మీ, యాకమ్మ, సుక్కు రాంచందర్,దేవులపల్లి సునిత, పీ లక్ష్మీ, సుజాత (మీనాక్షి) నాగమణి, ఎల్కపల్లి లక్ష్మి శ్రీనివాస్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మహిళా అధ్యక్షురాలు ఏసుమణి



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )–** అఖిల భారత మహిళా కాంగ్రెస్ 40 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సొంగా ఏసు మణి మహిళా మణులందరికీ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఏసుమణి మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రిగా శ్రీమతి ఇందిరా గాంధీ ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చారని మహిళలు తలుచుకుంటే ఎటువంటి అవంతరాలు ఏర్పడిన అనుకున్నది సాధించే తత్వం మహిళల్లో ఉంటుందని అన్నారు మహిళలను ప్రోత్సహించే దిశలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సీతక్క లాంటి వీర నారీని రాష్ట్ర శిశు సంక్షేమ మంత్రి పదవితో గౌరవించిందని అన్నారు మహిళల ఎదుగుదలను ప్రోత్సహించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు మహిళలు ఎక్కడైతే కీర్తించబడతారో అక్కడే విజయం చేకూరుతుందని మహిళలకు అన్ని విధాల రక్షణగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.

# గణపతి నవరాత్రి ఉత్సవ మండపాల్లో మంత్రి పొంగులేటి

**పాల్వంచలో విస్తృతంగా పర్యటించిన మంత్రి**

**ఘన స్వాగతం పలికిన రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**- గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచ పట్టణంలో విస్తృతంగా పర్యటించి, వినాయక మండపాలను సందర్శించారు. పాల్వంచ మార్కెట్ లో వర్తక సంఘం ఆధ్వర్యంలో, కే ఎస్ పి రోడ్ లోని తాపీ సంఘం ఆధ్వర్యంలో, రాంనగర్ లోని తూర్పు కాపు సంఘం ఆధ్వర్యంలోని మండపాల్లో మంత్రి పొంగులేటి పూజలు చేసారు. ఆయా ప్రాంతాల్లో భక్తులు, మహిళలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.పాల్వంచలో పర్యటించిన మంత్రి పొంగులేటి కి డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లో పొంగులేటికి స్వాగతం పలికిన అనంతరం కొత్వాల మంత్రిని శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.

# పట్టణంలో భారీ ఎత్తున విస్తృతంగా గణపతి అన్నదాన కార్యక్రమాలు





**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)**- ఇల్లందు పట్టణం రైల్వే బ్రిడ్జ్ దగ్గర మూడో వార్డ్ పరిధిలో నెలకొని ఉన్న వినాయక మండపం లో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, వార్డ్ కౌన్సిలర్ కొక్కు నాగేశ్వర్ రావు, పింగళి నరేష్, మాధవ్, సుధాకర్, నిర్వాహకులు శాసనాల రామయ్య, గుండంపల్లి సతీష్, మణికంఠ, ఆజాద్, రవి, షోను, హరి ఈశ్వర్ , శ్రావణ్, శివ, షన్ను , బాల తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలోంచారు. పట్టణ కూరగాయల మార్కెట్లో పెద్దల ఆధ్వర్యంలో గణేష్ అన్నదాన కార్యక్రమంలో కూరగాయల మార్కెట్లోని పెద్దలు షేక్ జానీ మియా, చంద్రశేఖర్,ఆకుకూరల పద్మ తదితర పెద్దల ఆధ్వర్యంలోఅన్నదాన కార్యక్రమం జరిగింది.భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అన్నదాన తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇంద్రానగర్, బాలాజీ నగర్, ఆజాద్ నగర్, సుభాష్ నగర్ గ్రామ పంచాయతీలలో గణేష్ అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు.

# గణేష్ నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా చూడండి





**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మంగళవారం జరగనున్న గణపతి నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. ప్రకాశం స్టేడియంలో వ్యవసాయ శాఖ దాని అనుబంధ శాఖల సమన్వయంగా నిర్వహించే స్టాల్స్, ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. సోమ మంగళవారాల్లో వ్యవసాయ శాఖ స్థానిక ప్రకాశం స్టేడియంలో రాష్ట్రస్థాయి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుండగా, మంగళవారం గణపతి నిమజ్జనం ఉండడం తో ఆయన డిఎస్పి రెహమాన్ కి పలు సూచనలు చేశారు. కొత్తగూడెం నలుమూలల నుంచి వినాయక ప్రతిమలతో ప్రకాశం స్టేడియం వచ్చే వాహనాలను వెనువెంటనే కొత్తగూడెం ప్రధాన రహదారి గుండా పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే రోజు జరుగుతున్న ఈ కార్యక్రమాలకు ఏ ఒక్కరికి ఇబ్బంది కలగవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, వన్ టౌన్ సిఐ కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**- మండలపరిధిలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీ పరిధిలోని శ్రీనగర్ ఐదవ వీధిలో గల వినాయక మండపము వద్ద జరిగిన పూజా కార్యక్రమంలో శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లూరి వెంకటేశ్వరరావు, శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ చంద్, వొట్టికొండ సాంబశివరావు,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, నేరెళ్ల రమేష్ కౌన్సిలర్ విజయకుమార్, రామ కృష్ణ, వీరచారి, ప్రవీణ్, నరేష్ పాల్గొన్నారు.



# ప్రజా సంబంధాలు మెరుగుపడేందుకు ఉత్సవాలు దోహదం

**సంతోషంగా నవరాత్రులు జరుపుకోవాలి**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**







**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**- పండుగలు, ఉత్సవాలు ప్రజా సంబంధాలు మెరుగుపడేందుకు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మంటపాన్ని సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గణేష్ ఉత్సవాలు, దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు వల్ల ఆ ప్రాంత ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడతాయన్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా నేటితరం యువకులు రెట్టిపు స్థాయిలో తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆర్థిక వనరులను సమకూర్చుకొని ప్రజల్లో ఆధ్యాత్మికతను నింపుతూ తద్వారా సమాజంలో శాంతికి దోహదపడుతున్న కమిటీల కృషి హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరు మన ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకునేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వాసిరెడ్డి మురళి, నేరెళ్ల సమాఖ్య, పిడుగు శ్రీనివాస్, లగడపాటి రమేష్,గద్దం ప్రభాకర్, బోయిన విజయకుమార్, యూసుఫ్, నేరెళ్ల రమేష్, సతీష్, అస్మద్ ఖాన్, సురేష్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామాంజనేయ కోలాట బృందానికి తృతీయ బహుమతి



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**- పల్లెటూరి కళాకారులను ప్రోత్సహిస్తూ వారిలో ప్రతిభ కనబరిచిన వారికి నైపుణ్యంతో నేర్పిస్తూ జిల్లా స్థాయి పోటీలలో తృతీయ బహుమతి గెలుపొందారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఆదివారం నిర్వహించిన కోలాట పోటీలలో మండల పరిధిలోని పెంట్లం గ్రామానికి చెందిన శ్రీ రామాంజనేయ కోలాట బృందానికి తృతీయ బహుమతి గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన బృందానికి 10116 రూ నగదు ను కమిటీ వారు అందించారు. ఈ పోటీలలో జిల్లాస్థాయిలో 16 బృందాలు పాల్గొన్నాయి. రేజర్ల గ్రామంలో నిర్వహించిన కోలాట పోటీలలో పెంట్లం బృందానికి తృతీయ బహుమతి రావడంతో బృందం గురువు అంజిబాబును గ్రామస్తులు అభినందించారు. గ్రామీణ సాంస్కృతిక నృత్యాలు కనుమరుగు కాకుండా కోలాటం నేర్చుకొని అతి తక్కువ సమయంలో మండలం నుండి వెళ్లి తృతీయ స్థానం సాధించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దమయంతి, శిరోమణి, కుమారి, జయమ్మ, రమ్య, నాగమణి, రమాదేవి, బేబీ, బన్నే వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**- మండల కేంద్రంలోని అమ్మ మెస్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన గణనాథుడి వద్ద గణేష్ మండలి ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతలు పెద్ద ఎత్తున సహకరించడంతో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని వ్యాపారస్తులు మానాల వెంకటేశ్వర్లు, బత్తిని సాయన్న, దడిగల శ్రీను, వై సురేష్, గమాలపాటి నగేష్, భద్రయ్య, నాగరాజు తదితరులు ప్రారంభించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి కమిటీ సభ్యులు గద్దం రవి, గామాలపాటి లక్ష్మీనారాయణ, గామాలపాటి సురేష్, గద్దం వీరన్న, శ్రీరంగం శ్రీనివాస్, గద్దం రామకృష్ణ, గామాలపాటి నరేష్, గద్దం సుమంత్, గామాలపాటి మున్న, గద్దం హేమంత్ కుమార్, సట్టు వినోద్, సట్టు కార్తీక్, సాయి చరణ్, మనీ సాత్విక్, చైతు, బబ్లు, ఇషాంత్, భవాని, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# కోతులు బాబాయ్ కోతులు

## -కోతులు దాడిలో బాలుడు, వృద్ధురాలకు గాయాలు

## - చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న ప్రజలు







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
కోతులు మందల మందలుగా గ్రామాల్లో సంచరిస్తూ ఇళ్లను ధ్వంసం చేస్తూ మనుషులపై దాడి చేసి గాయపరచడంతో పెనుబల్లి మండల ంలోని గ్రామాల్లోని ప్రజలు భయబ్రాం తులకు గురవుతున్నారు. శనివారం కోతులు దాడి చేసి గాయపరచడంతో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధురాలికి, ఒక బాలుడికి చికిత్స అందించారు. మండలంలో వేరువేరు గ్రామాల్లో ఇద్దరకు కోతులు దాడి చేసి గాయపరిచాయి. మండాలపాడు గ్రా మానికి చెందిన ఏడు సంవత్సరాల బాలుడు ఇంటి వద్ద ఆడుకుంటుండగా కోతి దాడి చేసి గాయపరిచింది. గంగదేవి పాడు గ్రామంలో 70 సంవత్సరాల వృద్ధురాలు తన ఇంటి వద్ద కూర్చుని ఉండగా కోతి దాడి చేసి గాయపరిచింది. పెనుపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఇరువురికి వైద్య సిబ్బంది చికిత్స అందించారు. పెనుబల్లి మండలంలో కోతుల బెడదరోజురోజుకి ఎక్కువ అయిపోతుంది. కోతులు మందగా చేరి ఒక్కసారిగా ఇళ్ళ మీద పడి ఇంటిలోని వస్తువులను పరిసర ప్రాంతాలను నాశనం చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇళ్లలోకి చొరబడి అందిన వస్తువులను, కూరగాయలు పళ్ళు, తీసుకెళుతున్నాయి. కోతులను మందలించే క్రమంలో మనుషులపై కోతులు ఎదురుదాడి చేస్తుండడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. కోతుల మందతో గ్రామాలలోని ప్రజలు పెంబెలుత్తుతు న్నారు. తరచుగా కోతుల దాడి చేసి పలువురు గాయల పాలవుతున్నారు. కోతుల బెడద నుండి కాపాడాలని కోతులను గ్రామాల నుండి అడవులలోకి విడిచి పెట్టే ఏర్పాట్లు చేయాలని ఆయా గ్రామాల కోతుల బాధితులు అధికారులను కోరుతున్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గోన్న మల్లు.నందిని



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**
మండలంలోని అమ్మపాలెం గ్రామంలో శ్రీగణేష్ ఉత్సవకమిటి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన మహా అన్నదానం కార్యక్రమానికి ముఖ్య అతిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ,ఆర్థికశాఖ మంత్రి మల్లు.బట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు.నంది ని హాజరై అన్నదానకార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ముందుగా నవరాత్రుల వేడుకల సందర్భంగా గణేష్ స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కమిటీ ఆధ్వర్యంలో నందిని ఫోటో ప్రతిమ జ్ఞాపికను అందిచి శాలువలు కప్పి గణంగా సన్మానించారు.ఈ కార్యక్రమలో మాజీ ఎంపిటిసి సభ్యులు బాణోత్.అనూష,జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థి వెజెండ్లా.సాయికుమార్,.మండల యువ నాయకులు వాంకుడొతు.అనిల్,మండల ఉపాధ్యక్షులు ఎస్కె.మస్తాన్, బాణోత్.నాగేశ్వరావు,అంజన్న,కోటి,రామారావు,రాము,నాగరాజు,వెం కన్న,లాలూ,రవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విష పురుగు కుట్టి వివాహిత మృతి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
పాత కారాయి గ్రామంలో విషాదం నెలకుంది. షేక్ హసీనా (25) అనే వివాహితను గుర్తు తెలియని విషపురుగు కుట్టడంతో మృతి చెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం పాత కారాయి గూడెం గ్రామానికి చెందిన షేక్ చాంద్ బాషా భార్య షేక్ హసీనా(25) ఇంటి పనులు చేసుకుంటున్న క్రమంలో సింక్ లో గిన్నెలు శుభ్రం చేస్తుండగా చేతి చిటికెన వేలుపై పురుగు కొట్టడంతో అస్వస్థకు గురైంది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో కొంత సమయం గడిచాక స్థానికులు గమనించి అస్వస్థకు గురైన హసీనాను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య కోసం అంబులెన్సులో ఖమ్మం తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. పాము కాటుకు గురై మృతి చెంది ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతురాలికి భర్త, సంవత్సరం కుమారుడు ఉన్నారు. భర్త రైస్ మిల్లులో పనిచేస్తుంటాడు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు విఎం బంజర్ ఎస్సై కే. వెంకటేష్ విచారణ చేపట్టారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**వైరాసూర్యమేజర్ న్యూస్ః॥**
లయన్స్ క్లబ్ వైరా మరియు లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్, లయన్స్ ఇంటర్నేషనల్ ఫండ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీలోని వరద బాధితులకు వైరాలోని వివిధ ప్రాంతాల్లో వర్షాల వల్ల ఇల్లు కూలిపోయిన వారికి తమ క్లబ్ సభ్యులు స్వయంగా ఇళ్లకు వెళ్లి పరిశీలించి న అనంతరం 90000 రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేసినామని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు. స్థానిక దత్త సాయి కళ్యాణ మండపం నందు జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడినారు గతంలో కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన సరుకుల పంపిణీ కార్యక్రమంలో కూడా తమ పాలుపంచుకోవడం జరిగిందని ప్రతి సంవత్సరం వర్షాలు వల్ల ఇబ్బంది పడుతున్నటువంటి ఇందిరమ్మ కాలనీ వాసులకు ఆహారాన్ని అందించడం పలు రకాలుగా సహాయాన్ని అందించడం చేస్తున్నామని ఆయన తెలిపినారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, గ్రేట్ విజన్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ





లగడపాటి ప్రభాకర్, కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రామ్ గోపాల్, ఉయ్యూరు రామకృష్ణ మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కొల్ల రాంబాబు సహాయ కార్యదర్శి జి .కిషన్ , తాడికొండ రాము వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత, సహాయ కోశాధికారి కట్ల సురేష్, డాక్టర్ కోటయ్య, వజినేపల్లి చక్రవర్తి, హుస్సేన్ ఇందిరమ్మ కాలనీ వాసులు తదితరులు పాల్గొనినారు.

# సెప్టెంబర్ 19 ,20, తేదీలలో క్రీడాపోటీలు ప్రారంభం

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 15 :**



సెప్టెంబర్ 19 , 20 తేదిలలో మండల స్థాయి పాఠశాలల క్రీడలు ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండలం లో ఉన్నటువంటి ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతున్నది .ఈ పోటీలు సెప్టెంబర్ నెల 19 వ , తారీకు బాలికలకు 20 వ, తారీకు బాలురకు నిర్వహించబడును ఆసక్తి ఉన్నటువంటి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామదర్శకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, అందరూ కూడా మీ మీ పిల్లలను సంసిద్ధులను చేసుకొనవలెను .అండర్ 17 ఇయర్స్ ఏజ్ గ్రూప్ 01/01/2008. తరువాత జన్మించి ఉండవలెను.14 సంవత్సరాల విభాగం మండల్ 14 ఇయర్స్ ఏజ్ గ్రూప్.01/01/2011.. తరువాత జన్మించి ఉండవలెను. అండర్ 17 ఇయర్స్ ఏజ్ గ్రూపు నందు 9 10 తరగతిలో చదువుతున్న వారు మాత్రమే అర్హులు. అండర్ 14 ఇయర్స్ ఏజ్ గ్రూప్ ఆరవ తరగతి నుండి 9 వ, తరగతి వరకు చదువుతున్న వారు మాత్రమే వయసు తప్పని సరి గా ఉండవలెను. ఈ పోటీలు నిర్వహించు వేదిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు క్రీడల నిర్వహణ బాధ్యతలను కల్లూరు మండల విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడును . క్రీడల నిర్వహణ కన్వీనర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు ప్రధానోపాధ్యాయురాలు ప్రత్తిపాటి నివేదిత , మండల విద్యాశాఖ అధికారి ఎం దామోదర ప్రసాద్ మండల కార్యదర్శి చిన్నబాబు, క్రీడల నిర్వహణ కార్యదర్శులు బి,బీమా,పిడి పసుపులేటి వీర రాఘవయ్య పి ఈ టీ కల్లూరు మండల స్థాయి ఆటల పోటీలకు పూర్తి సహాయ సహకారం తోపుడు బండి ఫౌండేషన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే సాధిక్ అలీ , కల్లూరు గ్రామ పెద్దల యొక్క సహాయ సహకారములు అందిస్తూ, ఉన్నారు . మండల వ్యాయామ దర్శకులు జీ రమాదేవి , తులసి రాధాకృష్ణ, త్రివేణి ,ఇంకా ప్రైవేటు పాఠశాలలందరు కూడాను ఈ పోటీల నిర్వహణలో పాల్పంచుకుంటూ ఉన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యం వారు వారి యొక్క సహాయ సహకారంలో అందిస్తున్నారు. పూర్తి వివరాల కొరకు పసుపులేటి వీర రాఘవయ్యను సంప్రదించ గలరు.సెల్ : 9440669401.

# ఇటికాల భాస్కర్‌కు ఇంజినీర్స్ డే పురస్కారం

**వైరాసూర్యమేజర్ న్యూస్ః॥**



తెలుగు వెలుగు సాహితీ వేదికలి సంస్థ ఈ రోజు విజయవాడ లోని బాల భవన్ లో ఇంజినీర్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలొ ఇటకాల భాస్కర్ ను ఘనంగా సన్మానించారు. ఇటికాల భాస్కర్ గృహ నిర్మాణానికి సంబంధించి 10 కి పైగా ఇంటి ప్లాన్స్ మరియు వాస్తు పుస్తకాలు, ITI విధ్యార్థుల కోసం మరియు సామాన్య గృహ నిర్మాణ దారులకు అవగాహన కల్పించటం కోసం ఎన్నో పుస్తకాలు రంచించి, సివిల్ ఇంజినీరింగ్ రంగానికి చేస్తున్న కృషికి గుర్తింపుగా అవార్డు తో సత్కరించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఇటికల భాస్కర్ ప్రస్తుతం వైరా,మణుగూరు మునిసి పాలిటీలు, సూడా ఖమ్మం లోని టౌన్ ప్లానింగ్ విభాగం లో JPO గా పనిచేస్తున్నారు.ఇంజినీర్స్ డే సందర్భంగా విజయవాడ లో సన్మానం పొందటం పట్ల ఖమ్మం లిసెన్స్ ఇంజినీర్స్,బిల్డర్లు, రోటరీ క్లబ్ సభ్యులు ఇటికాలను అభినందించారు..

# సీతారాం ఏచూరికి ఘన నివాళి



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్ ) మండల పరిధిలోని చిన్న గోపతి గ్రామంలో ఇటీవలే ఆనారోగ్యంతో కన్ను మూసిన మాజీ ఎంపీ, సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆది వారం నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి మండల కమిటీ సభ్యులు బోయినపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఎన్నో సంస్కరణ చేర్పులు మార్పులు లో ప్రముఖ పాత్ర ఉండేదని,దేశంలో కమ్యూనిస్టు పార్టీలు అధికారంలో లేకపోయినా కానీ దేశాభివృద్ధి లో తన సలహాను,సూచనలు తీసుకునేవారని గుర్తుచేశారు.ఏచూరి మరణం సీపీఎం పార్టీ కి మాత్రమే నష్టం కాదని దేశానికి అదేవిధంగా కార్మిక రైతాంగానికి,పేద మధ్యతరగతి అణగారిన వర్గాల ప్రజలకు సైతం నష్టమన్నారు.ఈకార్యక్రమంలో సీపీఎం ఐద్వా నాయకులు బత్రి గోపయ్య,బోలమాల యోహాను, రూబెన్,కొచ్చర్ల లెనిన్,కురెల్లీ సరోజని,డేవిడ్,నిర్మల,రూతమ్మ,కూమారి తదితరులు నివాళులర్పించారు.

# కాల్వ పునరుద్ధరణ పనులలో వేగం పెంచాలి

**- రాష్ట్ర రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**-24 గంటల పాటు పనులు జరగాలి**

**-కూసుమంచి మండలం హట్యాతండా వద్ద పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి**







ఖమ్మం, సెప్టెంబరు15:సూర్యమేజర్ న్యూస్:ు పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక పునరుద్ధరణ పనులలో వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం మంత్రి పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం హట్యాతండా వద్ద పాలేరు ఎడమ కాల్వ గండి ప్రదేశంలో జరుగుతున్న పునరుద్ధరణ పనుల తీరును పరిశీలించారు. పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక వివరాలు, తాత్కాలికంగా చేపడుతున్న పనులు, శాశ్వత పునరుద్ధరణ పనులు, మొదలగు పనుల వాటిపై అధికారులతో మాట్లాడి, ప్రస్తుతం రైతులకు సాగునీరు అందించడానికి చేపట్టిన పనులలో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి సూచించారు. గండి పూడిక పనులు 24 గంటల పాటు జరగాలని, అవసరమైన మేర అదనపు యంత్రాలు, షిఫ్టులవారీగా కార్మికులు పనిచేసేందుకు ఏర్పాట్లు చేయాలని, కాల్వ తవ్వకం, లైనింగ్ పనులు సమాంతరంగా జరగాలని మంత్రి అధికారులను ఆదేశించారు.మంత్రి పర్యటన సందర్భంగా ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, ఎస్ఇ నర్సింగ రావు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# వైరాలో పర్యటించిన:- మల్లునందిని



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

ఖమ్మం జిల్లా వైరా మండల కేంద్రంలో డిప్యూటీ సీఎం బట్టి విక్ర మార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పర్యటించారు ఈ సందర్భంగా మల్లు నందిని కి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు వైరా మండల కేంద్రంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఆర్యవైశ్య సంఘం వాసవి యూత్ లక్ష్మీ గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన గణేష్ మండపాలలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు గోమాతకు పూజలు నిర్వహించారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు ప్రతి ఒక్కరూ విఘ్నేశ్వరుని పూజించి ఆయన ఆశీస్సులు పొందాలని కోరారు ఈ సందర్భంగా మల్లు నందిని ని ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు అనంతరం వాసవి యూత్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సిద్ధి బుద్ధి విగ్నేశ్వరునికి కళ్యాణం జరిపించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వనమా విశ్వేశ్వరరావు మిట్టపల్లి కిరణ్ కొప్పురావూరి శబరినాథ్ వర్తక సంఘం ప్రముఖులు వనమా చిన్ని నూకల వాసు కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి ఏదునూరి సీతారాములు, పమ్మి అశోక్, బత్తుల గీత,పొదిలి హరినాథ్ పసుపులేటి మోహన్ రావు పల్లపు కొండలు బోల్ల గంగారావు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ




**వైరా సూర్యమేజర్ న్యూస్:ు**

లయన్స్ క్లబ్ వైరా మరియు లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్, లయన్స్ ఇంటర్నేషనల్ ఫండ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీలోని వరద బాధితులకు వైరాలోని వివిధ ప్రాంతాల్లో వర్షాల వల్ల ఇల్లు కూలిపోయిన వారికి తమ క్లబ్ సభ్యులు స్వయంగా ఇళ్లకు వెళ్లి పరిశీలించి న అనంతరం 90000 రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేసినామని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు. స్థానిక దత్త సాయి కళ్యాణ మండపం నందు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడినారు గతంలో కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన సరుకుల పంపిణీ కార్యక్రమంలో కూడా తమ పాలుపంచుకోవడం జరిగిందని ప్రతి సంవత్సరం వర్షాలు వల్ల ఇబ్బంది పడుతున్నటువంటి ఇందిరమ్మ కాలనీ వాసులకు ఆహారాన్ని అందించడం పలు రకాలుగా సహాయాన్ని అందించడం చేస్తున్నామని ఆయన తెలిపినారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, గ్రేట్ విజన్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్, కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రామ్ గోపాల్, ఉయ్యూరు రామకృష్ణ మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కొల్ల రాంబాబు సహాయ కార్యదర్శి జి .కిషన్ , తాడికొండ రాము వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత, సహాయ కోశాధికారి కట్ల సురేష్, డాక్టర్ కోటయ్య, వజినేపల్లి చక్రవర్తి, హుస్సేన్ ఇందిరమ్మ కాలనీ వాసులు తదితరులు పాల్గొనినారు.

# వైరా బోడేపూడి కళానిలయం వైద్య శిబిరం విజయవంతం

## -111 నెలలుగా వైద్య శిబిరం నిర్వహణ



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

వైరా బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపుడి వేంకటే శ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్య శిబిరాన్ని 111వ నెల విజయవంతంగా నిర్వహించారు. బోడేపుడి కళానిలయం వైద్య శిబిరం ద్వారా గత 111 నెలలుగా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 రూపాయలకు అందిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. 111 నెలల క్రితం ప్రారంభమైన బోడేపూడి వైద్య శిబిరానికి డాక్టర్ల బృందం క్రమం తప్పకుండా హాజరు కావడం, వాలంటీర్లు నిబద్ధతతో పనిచేయడం వలన విజయవంతంగా ముందుకు సాగుతోందని సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని, వర్షాకాలంలో గుండె, శ్వాసకోశ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగర్తగా ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం వాలంటీర్లు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, కంభంపాటి సత్యనారాయణ, పాసంగులపాటి చలపతిరావు, మందడపు నాగేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, తాటి కృష్ణకుమారి, పూనాటి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బైక్‌ని ఢీ కొట్టిన లారీ

## -యువకుడికి గాయాలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... పెనుబల్లి మండలం లంక పల్లిలో జరిగిన రోడ్డు యువకుడికి తీవ్ర గాయాల య్యాయి. పెనుబల్లి మం డలం భవన్న పాలెం గ్రామానికి చెందిన బొమ్మ కట్టి గణేష్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వియ్యం బంజర్ గ్రామం నుండి సత్తుపల్లి వెళుతున్న క్రమంలో లంకపల్లి వద్ద జాతీయ రహదారిపై ఖమ్మం వైపు వెళ్తున్న లారీ ఢీకొనడంతో ద్విచక్ర వాహన చోదకుడు గణేష్ తీవ్ర గాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు. స్థానికులకు హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. వివిం బంజర పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి లారీని పోలీస్ స్టేషన్ తరలించి దర్యాప్తు చేపట్టారు.

# కల్లూరు ప్రభుత్వ హాస్పటల్ ప్రాంగణంలో చాంబర్ లీకేజై ఎడిసిపడుతున్న భగీరథ త్రాగు నీరు

## - వరదగా వృధాగా పోతున్న పట్టించుకోని అధికారులు



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 15 : కల్లూరులో ప్రభుత్వ హాస్పటల్ ప్రాంగణంలో గల మంచినీటి పథకం వద్ద గల పైప్ లైన్ ఛాంబర్ భగీరథ త్రాగు నీరు ఏ గి సి పడుతున్నాయి. దీంతో ఛాంబర్ నుంచి వృధాగా వరదలా మారిన నీరు హాస్పిటల్ మంచి పథకం వద్ద చెరువును తలపిస్తున్నాయి. అదే విధంగా కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద కూడా భగీరథ పైప్లైన్ లైకేజ్ అయి వృధాగా నీరు వరదలా పారుతున్నాయి . ఇలా ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగ ణంలో గత మూడు నెలలు క్రితం నుండి ఛాంబర్ వద్ద లీకేజీ అయి నీరు ఎగిసిపడుతున్నా కూడా అధికారులు దృష్టికి రాకపోవడం వారి పని తీరు కు నిదర్శనంగా చెప్పవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పంది ంచి పైప్ లైన్ల ద్వారా లీకేజీలను నివారించి త్రాగునీరు వృధా కాకుండా దృష్టి సారించాల్సిన అవసరము ఉంది ఈ విధంగా భగీరథ నీరు లీకేజీ అయి వృధాగా పోతున్న ఈ విషయమై సంబంధిత అధికారి దృష్టికి తీసుకు వెళ్ళగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# యువకుని ఆత్మహత్య



చింతకాని సూర్య మేజర్ న్యూస్:- మండల పరిధిలో వందనం గ్రామ శివారులో ఉన్న గంగమ్మ తల్లి దేవాలయంలో ఉరేసుకొని యువ కుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది పోలీసులు కొనిజర్ల మండలం అనంతారం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు తప్పెడ వంశి (25 )అనే యువకుడు ఆరు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకొని భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా భార్య తల్లిగారి ఇంటి దగ్గర ఉండి రానని చెప్పడంతో మనస్థాపానికి గురై కుటుంబ కలహాలతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు చింతకాని ఎస్ఐ నాగుల మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# సెల్ టవర్లు...'హెల్' టవర్లే!

## -లడక్ బజార్లోని నూతనంగా నిర్మిస్తున్న ఎయిర్టెల్ సెల్ టవర్ ని వెంటనే తొలగించాలని స్థానికులు ధర్నా

మధిర, సూర్య మేజర్ న్యూస్: 'సెల్ టవర్లతో రేడియేషన్ దారుణంగా విస్తరిస్తోంది. దాంతో మానవుల ఆరోగ్యం దెబ్బ తింటోంది. జనావాసాల నడుమ సెల్ టవర్ల ఏర్పాటును నిరోధించండి.' అంటూ కొంతకాలంగా నిపుణులు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు మొరపెడుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. పెపైచ్చు కోర్టుల్ని కూడా తప్పుదోవ పట్టించి, సెల్ టవర్లతో రేడియేషన్ ప్రభావం పెద్దగా ఉండబోదంటూ వక్రభాష్యాలు చెప్పారన్న ఆరోపణలున్నాయి. ప్రధానంగా జనవాసాలు,దేవాలయలుపాఠశాలలు, కళాశాలలు, ఆస్పత్రులు ఉన్న ప్రదేశాలకు దూరంగా విటిని నిర్మించాలనే నిబంధనను తుంగలోకి తొక్కి ఇష్టానుసారంగా విటిని నిర్మిస్తున్నారు. ఇదే కోవాలో మధిర పట్టణంలో లడక్ బజార్ మిలీనియం స్కూల్ దగ్గరలోని జనం నివసిస్తున్న ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఎయిర్టెల్ సెల్ టవర్ ను తొలగించాలని లడక్ బజార్ నివాసులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నివాసములకు అతి సమీపంలో సెల్ టవర్ ను ఏర్పాటు



చేస్తున్నారని మొన్నటి వరకు చాలా కుటుంబాలు వరదల వల్ల ఇబ్బంది పడ్డారని, ఇప్పుడు సెల్ టవర్ ఏర్పాటు చేస్తే రేడియేషన్ వలన నిత్యం అనేక రోగాల సమస్యలతో ఎదుర్కోవాల్సి వస్తుందని. ఈ సెల్ టవర్ రేడియేషన్ వలన చిన్న పిల్లలు, వృద్ధులు, పెద్దలు అనేక రోగాలు బారిన పడే అవకాశం ఉందని. అందువలన సెల్ టవర్ నిర్మాణమును వెంటనే నిలిపివేయాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ కు ధర్నా ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు

# చిరు పొట్ట దశలో ఉన్న వరి పేరుకు సాగునీరు లేక నెర్రెలు ఇచ్చే దశకు చేరుకున్న దృశ్యం

## -చంద్రుపటల్లో సాగునీరు లేక ఎండిపోతున్న వరి పేరును చూపిస్తున్న రైతులు

## -సాగర్ జలాల కోసం ఎదురు చూస్తున్న రైతులు, -చిరు పట్టుదశలో ఉన్న వరి పేరు

## - యుద్ధ ప్రాతి పదికనబీ కాల్వ గండిని పూడ్చి సాగునీరు అందించాలని కోరుతున్న రైతులు

## - సాగునీరు అందకపోతే తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తున్న రైతులు



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 15 : సాగర్ ఎడమ కాలువ రెండో జోన్ పరిధిలోని కల్లూరు డివిజన్ మధిర బ్రాంచ్ కాల్వకు సత్వరమే సాగునీరు అందించి ఎండిపోతున్న వరి పైరును కాపాడాలని, ఈ ప్రాంతానికి చెందిన పలువురు రైతులు తెలంగాణ రాష్ట్ర సర్కారును కోరారు. ఇటీవల తుఫానుల ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో వరి పొలాల గట్లపై పూర్తిస్థాయిలో గండ్లు పడి నీరు నిల్వ లేకుండా బయటకు వెళ్ళాయని , రైతులు వివరించారు. ఆదివారం మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో సాగర్ ఆయు కట్ట కింద సాగునీరు అందక ఎండిపోయే దశలో ఉన్న వరి పైరును క్షేత్ర స్థాయిలో పలువురు రైతులు సందర్శించి చిరు పొట్ట దశలో ఉన్న వరి పైరు ను విలేకరుల కు ఆ గ్రామ రైతులు చూపించారు. ఈ సందర్భంగా గ్రామ బాధిత రైతులు జక్కంపూడి కిషోర్ వల్లపునేని రవి, దొడ్డపునేని రవి, శ్రీనివాసరావు లు మాట్లాడుతూ, సాగర్ ఎడమ కాలువ ఎగువన కూసుమంచి వద్ద వరద ప్రభావంతో పడిన గండిని యుద్ధ ప్రాతిపదిక పై ప్రభుత్వం అధికార యంత్రాంగం ఆధునిక యంత్రాలను అదనంగా ఉపయోగించి యుద్ధ ప్రాతిపదికన గండ్లు ను పూడ్చారని, ఆ క్రమంలోనే సాగర్ కాల్వ పైన కూసుమంచి వద్ద పడిన గండిని జిల్లా మంత్రులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,జల వనరుల శాఖ అధికారులు ఇట్టి విషయం పై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని, సాగర్ ఆయుకట్టు చివరి ప్రాంతాన్ని చెందిన రైతులు కోరారు. అందులో భాగంగా సత్వర చర్యలు వెంటనే చేపట్టాలని, వారు కోరారు. ఈ వానకాల సీజన్లో వర్షాల కారణంగా సాగర్ ఆయు కట్టు కింద జూలై, ఆగస్టు మాసం లోనే వరి సాగు చేయటంతో ఇప్పటికి వరి పైరు పొట్ట దశలో చేరుకుందన్నారు. ఇంకాను మధిర బ్రాంచ్ కాల్వ పరిధిలో సాగర్ ఆయుకట్టు కింద లింగాల ,బోడుమల్లి వాచ్యానాయక్ తండా, రఘునాథ బంజరు ,చెన్నూరు, పాయపూరు, ముచ్చవరం, వైఎస్ పురం ,వెనువల్లి ,చిన్న కోరుకొండి, మర్లపాడు తదితర గ్రామాలలో సాగు చేసిన వరి పైర్లు చిరు పొట్ట దశలో ఉన్నందున సత్వరమే సాగునీరు అందకపోతే నేల నెర్రలిచ్చి వరి పైరు ఎండిపోతుందని ఈ ప్రాంతానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధిర బ్రాంచ్ కాల్వ పరిధిలో 31 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఏపీలో బుడ మేరుకు గండ్లు పడితే అక్కడ అధికార యంత్రాంగం ఆధునిక యంత్రాలను అదనంగా వినియోగించి యుద్ధ ప్రాతిపదికన అట్టి గండ్లను పూడ్చారని, ఆ క్రమంలోనే సాగర్ కాల్వపైన కూసుమంచి వద్ద పడ్డ గండిని యుద్ధ ప్రాతిపదికన పూడ్చి రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

# కల్లూరులో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి

## - గణపతి మండపాల వద్ద అన్నదానం



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 15 : మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆదివారం గణేష్ మండపాల వద్ద భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికంగా మెయిన్ సెంటర్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఇంకను బొమ్మరిల్లు నగర్ లలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై షాకీర్ ప్రారంభించారు . తరలించి పలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, భక్తులు, నృత్యాలు ,చేశారు.

# పామాయిల్ రైతులకు గుడ్ న్యూస్

**- ఫలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల కృషి**

**- పామాయిల్ రైతుల కుటుంబాలలో ఆనందోత్సవం**





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విన్నపముతో ముడి దిగుమతులపై పన్ను 5.5 నుండి 27.5 శాతానికి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పామాయిల్ రైతులకు లాభం చేకురనుంది. దీంతో పామాయిల్ గెలల ధర రూ 1500 నుంచి రూ 1700 రూపాయల వరకు పెరిగే అవకాశం ఉంది.

**-మంత్రులు శివరాజ్ సింగ్ తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పామాయిల్ రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేసిన విషయాన్ని మండల రాజకీయ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మంత్రి తుమ్మల సేవలను గుర్తు చేసుకున్నారు ఈ క్రమంలోనే గతంలో కరోనా సమయంలో ఇతర దేశాల నుండి పామాయిల్ గెలలు దిగుమతి లేకపోవడంతో ముడిచమురు దిగుమతి సుంకం అధికంగా ఉండటంతో పామాయిల్ గెలలు ధర అమాంతంగా 24 వేలకు పెరిగింది పెరిగిన ధర రైతుల పాలిట మూడు నాళ్ళ ముచ్చటగానే మిగిలింది 24 వేల నుండి 12 వేలకు పామాయిల్ గలలు ధరలు పడిపోవడంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది పామాయిల్ రైతులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో ఇటీవల ఖమ్మం కు వచ్చిన రైతుల పెన్నిధిగా రైతులతో కలిసి కేంద్ర మంత్రికి వినతి పత్రాన్ని అందజేసి ఆయన కర్తవ్యం నిర్వర్తించారు ఈ దిశలోనే మంత్రి తుమ్మల కృషి ఫలించి కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే దిశలో పామాయిల్ ముడి చమురు దిగుమతి సుంకం పెంచుతు న్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో పామాయిల్ రైతుల కుటుం బాలు ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారు ఈ సందర్భంగా పామా యిల్ రైతుల పక్షాన నిలబడి రైతుల శ్రేయస్సు కోసం సమస్యను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతుల పాలిట రైతు బాంధవుడుగా నిలిచిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కు.. మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు అంతేకాకుండా సమస్యను మంత్రులకు చేరవేసిన ఫామ్ ఆయిల్ అడ్వజరి కమిటీ సభ్యులు, సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# కనిగిరి కొండలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం - కలెక్టర్ జితేష్ పాటిల్

**-రిజర్వ్ ఫారెస్ట్‌లో ఒంటరిగా 8 కిలోమీటర్లు నడిచెల్లిన కలెక్టర్**

**- అడవిలోని గిరిజనలతో కలిసి పర్యటన**

**- అధికారులకు కూడా సమాచారం ఇవ్వని కలెక్టర్**

**- ప్రభుత్వ కార్యాలయాలకు కూడా బ్యాంబో క్లస్టర్ నుంచే ఫర్నిచర్ కొనుగోలు చేస్తాం**

**- కలెక్టర్ తెగింపుకు శభాష్ అంటున్న జిల్లా ప్రజలు**









**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** అది ఒక మారుమూల గిరిజన ప్రాంతం చుట్టూ రిజర్వు ఫారెస్ట్ అందులోనూ సమస్యాత్మక ప్రాంతంగా గుర్తింపు పొందిన అటవీ ప్రాంతం, కనీసం ద్విచక్ర వాహనం కూడా వెళ్లలేని ప్రాంతం అలాంటి అటవీ ప్రాంతంలో జిల్లా కలెక్టర్ ఆదివారం తెల్లవారుజామున ఆ గ్రామానికి చేరుకొని అక్కడున్న గిరిజనులను వెంట తీసుకొని సుమారు 8 కిలోమీటర్లు కాలినడకన అడవిలో నడిచి వెళ్లి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశారు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామపంచాయతీ శివారు రిజర్వుడు ఫారెస్ట్ లో ఉన్న కనకాద్రి గుట్టలను ఆ ప్రాంత గిరిజనులతో కలిసి జిల్లా కలెక్టర్ వి జితేష్ పాటిల్ అడవి మార్గంలో సుమారు 8 కిలోమీటర్లు నడిచి వెళ్లి కనకాద్రి గుట్టలను సందర్శించారు. ఆదివారం ఉదయం ఆరు గంటల 30 నిమిషాలకు బెండలపాడు గ్రామం చేరుకున్న కలెక్టర్ ఎవరికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామ శివారులో ఉన్న బ్యాంబో క్లస్టర్ వద్ద తన వాహనాన్ని ఆపి క్లస్టర్ కు సంబంధించిన గిరిజనులను వెంట తీసుకొని సుమారు ఎనిమిది కిలోమీటర్లు కాలినడకన కొండలు, జలపాతాలు, దాటుకుంటూ కనకాద్రి కొండల పైకి ఎక్కుతూ ప్రకృతిని ఆస్వాదించారు. కొండలపై కాకతీయ రాజులు నిర్మించిన స్థావరాలను, కోనేరు, ఏనుగుల బావి, పసుపు బావి, బొౖద్రాయి, సందర్శించారు. అలాగే ప్రతాపరుద్రుడు నిర్మించిన శ్రీ పల్లేరు వీరభద్ర స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. మళ్లీ కాలినడకన తిరుగు ప్రయాణంలో హస్తాల వీరన్న స్వామి దేవాలయం, నర్తనశాలను, కొండలపై నుంచి జాలువారుతున్న జలపాతాలను సందర్శించి గ్రామ శివారులో ఉన్న బ్యాంబో క్లస్టర్ కు చేరుకున్నారు. అక్కడ గిరిజనులు తయారు చేస్తున్న ఎదురు బొంగులతో తయారు చేస్తున్న వస్తువులను, స్వయంగా పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి లభిస్తున్న సబ్సిడీల గురించి ఉపాధి అవకాశాల గురించి గిరిజనులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈరోజు నేను ఒక అద్భుతమైన ప్రదేశాన్ని చూశానని అన్నారు విహార యాత్రలు కోసం వేరే రాష్ట్రాలకు దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని బెండలపాడు అటవీ ప్రాంతం ఒక అద్భుత విహారయాత్ర ప్రాంతమన్నారు. ఇక్కడి వాతావరణంతో పాటు కల్మషం లేని ఆదివాసీలను చూసి మనసు ప్రశాంతత కలిగిందన్నారు. ఈ అటవీ ప్రాంతంలో కాకతీయుల కాలంలో నిర్మించిన రాతి గోడలు కోనేరు పల్లేరు వీరభద్ర స్వామి టెంపుల్ ఆధ్యాత్మిక కేంద్రంగా అనుభూతిని చ్చిందన్నారు. అలాగే ఇదే ప్రాంతంలో హస్తాల వీరన్న స్వామి దేవాలయం, జలపాతాలు, పచ్చని అడవి మధ్యలో నడుచుకుంటూ వెళుతున్న సమయంలో పిచ్చుకల అరుపులు, తనను ఎంతగానో కట్టిపడేసాయన్నారు. మనం కోసం దేశాలు దాటి వెళుతున్నామని చక్కటి ప్రదేశం మన ప్రాంతంలో ఉండటం మనమందరం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రతి ఒక్కరు ఫ్యామిలీతో వచ్చి సందర్శించే విధంగా దీనిని త్వరలోనే పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేం దుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

ముఖ్యంగా టూరిజం గా డెవలప్ అవ్వడానికి గ్రామస్తులు ముందుకు రావాలన్నారు. తమ గ్రామమానికి వచ్చే టూరిస్టులకు మీ ఇంట్లో వసతి, భోజన సదుపాయం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం మరింత త్వరగా అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే ఇక్కడికి వచ్చే పర్యాటకులకు కావాల్సిన హిల్స్, (గృహాలను) బ్యాంబో క్లస్టర్ కంపెనీ నుంచి ఏర్పాటు చేసి వారికి కూడా ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే వారు తయారు చేసిన ఉత్పత్తులను కూడా విక్రయించుకునేందుకు కూడా వీలుగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఈ బ్యాంబో క్లస్టర్ ద్వారా పూర్తిసా ్థయిలో ఎదురు ఉత్పత్తులు అందుబాటులోకి వచ్చాక జిల్లావ్యాప్త ంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురుతో తయారు చేసిన కుర్చీలు, బల్లలు, టేబుల్స్, ను కొనుగోలు చేస్తామన్నారు. ఈ పర్యటనలో ఎంపీ డీవో బయ్యారపు అశోక్, సబ్ ఇన్స్పెక్టర్ గంజి స్వప్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, నియోజకవర్గ సేవాదళ్ కార్యదర్శి ఫజల్ బక్షి, బ్యాంబు క్లస్టర్ చైర్మన్ వీసం నాగభూషణం, వైస్ చైర్మన్ మల్లం కృష్ణయ్య, సభ్యులు బొౖరా సురేష్, కారం అన్వేష్, వర్ష శీను, కుంజా కృష్ణయ్య, చీదర ప్రసాద్, పోడియం నరసింహారావు, మల్లం వెంకటేశ్, రేసు సురేందర్, బోడా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిరి సిద్ధి వినాయక మండపం నందు కుంకుమ పూజ అర్చన కార్యక్రమం









**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్.**

శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రుల మహెూత్సవం సందర్భంగా ఆదివారం రోజు మామిళ్లగూడెంనదు వేంచేసియున్న వరసిద్దివి నాయకుని మండపంలో కుంకుమ పూజ అర్చన అత్యంత వైభవంగా కమిటీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అత్యధిక సంఖ్యలో కుంకుమ పూజలోపాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులైనారు తదుపరి గణేష్ మహారాజుని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు తదుపరి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి అనుగ్రహాన్ని పొందినారు.

ఈ సందర్భంగా కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు ఎస్బిఐ టి ఆర్ జె సి కాలేజీల చైర్మన్ కవిత- కృష్ణపుణ్య దంపతులు స్టీల్ తాంబూలాలు వితరణ చేసారు.

## ఘనంగా జరిగిన ముత్యాలమ్మ జాతర

**-అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన**

**-కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు**





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ముత్యాలమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు. సూర్యాపేట జిల్లా హుజూ ర్నగర్ గ్రామంలో ముత్యా లమ్మ జాతరలో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ...ముత్యాలమ్మ జాతరలో పాల్గొన్న భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు అమ్మవారి అనుగ్రహం అందించి నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్న భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆతుకూరి శ్రీనివాసరావు, ఆతుకూరి రమేష్, ఆతుకూరి రంగారావు, బైరు అన్విత్,గ్రామ పెద్దలు,ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంతల మాయం, గుండెల్లో భయం

**-రోడ్లన్నీ గోతుల మయం...వాహనదారుల్లో భయం**

**-రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న జనం**

**-రోడ్లను బాగు చేయండి స్థానికులు, వాహనాదారులు**





ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-

ముదిగొండ నుంచి ఖమ్మం వెళ్లే దారిలో రోడ్డు గుంతలమయమైంది. రోడ్డు మొత్తం అడుగడుగునా గుంతలు పడటంతో ఈ మార్గం వెంట వెళ్లాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి మండల కేంద్రానికి ప్రతిరోజు వెళ్లే అధికారులు, ప్రజా ప్రతినిధులు గుంతలను తప్పించుకొని పోవడం తప్ప, వరమ్మత్తులు చేసిన దాఖలు లేవు. ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనాలు ఈ రహదారిపై తిరుగుతుంటాయి. గుంత వద్ద ద్విచక్ర వాహనాలు పల్టీ కొడుతున్నాయి. ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారిన గుంతల పరిస్థితి ఇంతేనా అని పలువురు వాపోతున్నారు. గుంతల మయంగా మారి అస్తవ్యస్తంగా తయారయ్యే. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు ఇంకా పూర్తిగా దెబ్బతిని మరింత అద్వానంగా మారడంతో రోడ్డుపై ప్రయాణించాలంటేనే వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులకు. ప్రజాప్రతినిధులకు ఎంత మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకోవడంలేదని చెబుతున్నారు.ఈ రోడ్డుపై ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గుంతల మయంగా మారిన రోడ్లను బాగు చేయాలని ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

# నిబంధనలన్నీ తూచ్..

**-లైసెన్స్ ఒకరిది...అమ్మేది ఇంకొకరు**

**-నిబంధనలన్నీ కాగితాలికే పరిమితమా?**

**-తవ్వే కొద్ది తప్పులు.. కప్పిపుచ్చుకునేందుకు అగచాట్లు**

**-వెలుగులోకి వస్తున్న అగ్రో సేవా కేంద్ర అక్రమాలు**

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-

ధనార్జనే ధ్యేయంగా కనీస విషయ పరిజ్ఞానం లేకున్నా వారు అమ్మినదే ఎరువులు, పురుగుమందులు.కనీస అర్హత లేకపోయినా ఎరువుల శాస్త్రీయ నామాలు తెలియకున్న ప్రమాణాలు పాటించకుండా ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ రైతులకు కష్టాన్ని కాచేస్తున్న రైతు అగ్రో సేవా కేంద్రం పై తవ్వే కొద్ది తప్పులు,అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి .రైతులు తెలిపిన వివరాల ప్రకారం గత ప్రభుత్వ హయాంలో మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన ఓ సీనియర్ బిఆర్ఎస్ నేత సహకారంతో సుమారు పది సంవత్సరాల క్రితం నుంచి ఖమ్మంలో నివాసం ఉంటూ బైపాస్ రోడ్డులోని ఓ కార్పొరేట్ కళాశాల సంబంధించిన బ్రాంచ్ కు ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి సర్టిఫికెట్లను ఉపయోగించి సుమారు ఐదు సంవత్సరాల క్రితం రైతు అగ్రో సేవా కేంద్రానికి అనుమతులను తీసుకున్నారని అంటున్నారు. అంతటితో ఆగకుండా సంబంధిత శాఖా జిల్లా స్థాయి అధికారులతో ఆర్థిక బంధాలను ఏర్పరచుకున్నారో ఏమోగానీ జిల్లాలోని ఏ రైతు సేవా కేంద్రానికి దిగుబడి కానంత యూరియాను మార్క్ఫెడ్ ద్వారా దిగుమతి చేసుకొని, రైతులకు ఎంఆర్పి రేట్లకు విక్రయిస్తే లాభాలు తక్కువ వస్తాయనీ భావించి ఓ ఫెర్టిలైజర్ షాప్ ద్వారానే కాకుండా ప్రైవేట్ వాహనాల ద్వారా ఇతర మండలాలకు అధిక ధరలకు సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనీ రైతులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ నిబంధన ప్రకారం డిగ్రీ అర్హత,బిఎస్సి అగ్రికల్చర్ రసాయన శాస్త్ర అర్హత సాధించిన వారికి మాత్రమే ఎరువులు,విత్తనాలు ఇతర రసాయనిక మందుల దుకాణాల నిర్వహణకు అనుమతి ఉంటుంది.ఎవరు సర్టిఫికెట్ ద్వారా లైసెన్స్ పొందారో వారే టెక్నికల్ పర్సన్ గా దుకాణాల్లో ఉండి రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది.దుకాణాల తనిఖీ సమయంలో టెక్నికల్ పర్సన్ లేకుండా విక్రయాలు జరిపితే శిక్ష 6ఏ యాక్ట్ కింద కేసు నమోదు చేయవచ్చు.కానీ ఈ అగ్రో రైతు సేవ కేంద్రంలో మాత్రం సొమ్ము ఒకరిది సోకొకరిది అన్నట్టుగా సర్టిఫికెట్ కలిగిన వ్యక్తి ఎక్కడో ఉంటాడు.ఇక్కడ కనీసం పదవ తరగతి పాస్ కాని వారు కూడా దుకాణాన్ని నిర్వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.అయినా సంబంధిత శాఖ అధికారి చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావట్లేదని రైతులు వాపోతున్నారు.అంతేకాకుండా యూరియా బస్తా రూ.265 విక్రయించాల్సి ఉండగా రూ.290-300 వరకూ అధిక ధరలకు విక్రయించడమే కాకుండా ఎరువులు అమ్ముతున్న డీలర్ బిల్లుపై ఒక రేటు వేస్తూ దాని వెనకాల మరో ధరను వేస్తున్నారని వారంటున్నారు.అధిక ధరలకు ఎరువుల విక్రయాలు జరుగుతున్న విషయం వ్యవసాయ శాఖ అధికారికి ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం శూన్యమని రైతులు తమ గోడును వెళ్లపుచ్చుతున్నారు.ఇక్కడ కనీసం స్టాక్ బోర్డు ఖాళీగా ఉంటుందని ఆరోపిస్తున్నారు.ఏ రైతుకైనా ఎరువులు విక్రయాలు జరపాలంటే తప్పనిసరిగా పాయింట్ ఆఫ్ సేల్ (పిఓఎస్) యంత్రం ద్వారా ఎరువులు విక్రయించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే.ఈ యంత్రాల ద్వారా అమ్మితేనే కేంద్రం నేరుగా నగదు బదిలీ విధానంతో కంపెనీలకు రాయితీలను జమ చేయనుంది.వ్యవసాయ శాఖ అధికారి తనిఖీ చేసినప్పుడు అక్కడ ఉన్న నిల్వలు పీఓఎస్ యంత్రంలో కనిపించే నిల్వలతో సరిపోవాలి.తేడాలుంటే వెంటనే లైసెన్సు రద్దు చేసే అధికారం ఉంది.ఎరువులు కొన్న రైతుకు తప్ప నిసరిగా వెంటనే రశీదు ఇవ్వాల్సి ఉంటుంది.ఎరువులు విక్రయిస్తే తప్పని సరిగా రైతు వేలిముద్ర,ఆధార్ నెంబర్‌ను పిఓఎస్ మిషన్‌లో అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది.కానీ ఈ అగ్రోస్ రైతు సేవ కేంద్రం నడుపుతున్న వ్యక్తి మాత్రం గ్రామంలో తనకు అనుకూలమైన వారికి ఇంటికి పిఓఎస్ యంత్రంతో వెళ్లి మరి కుటుంబ సభ్యులు,వేలి ముద్రలు,ఆధార్ కార్డులను అప్లోడ్ చేయడానికే ఒక మనిషిని ఏర్పాటు చేసుకున్నారని రైతులంటున్నారు.గ్రామంలో ఉన్న అగ్రో రైతు సేవ కేంద్రాన్ని రాజకీయ,ఆర్థిక పలుకుబడి ఉన్న ఓ ఫెర్టిలైజర్ షాప్ యజమాని నడిపిస్తున్నాడని సంబంధిత శాఖ అధికారికి తెలిసిన చర్యలు తీసుకోవడమే కాకుండా, అదే ఫెర్టిలైజర్ షాపులో కూర్చొని అగ్రో సేవా కేంద్రానికి షోకాజ్ ఇచ్చారంటే వారి మధ్య ఉన్న ఆర్థిక బంధం ఏ పాటితో అర్థం చేసుకోవచ్చని రైతులంటున్నారు.అగ్రో రైతు సేవా కేంద్రం తో పాటు మరో ఫెర్టిలైజర్ షాప్ మీద కూడా ఆరోపణలు వస్తే ఒక్కళ్ళకే షోకాజు ఇవ్వటం అంతుచిక్కని ప్రశ్నగా మారిందని వారు అంటున్నారు.మండలంలో ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సంబంధిత శాఖ అధికారికి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉన్న రైతు అగ్రో సేవా కేంద్రంలో ఏం జరుగుతుందో ఎవరో ఫిర్యాదు చేస్తే గాని తెలియలేదంటే నమ్మశక్యంగా లేదని వారు అంటున్నారు.గత కొన్ని ఏండ్లుగా అక్రమ మార్గంలో రైతుల కష్టాన్ని కాజేస్తున్న అక్రమార్కులపై కనీసం ఇప్పుడైనా సంబంధిత శాఖ అధికారులు తీసుకుంటున్న జీతానికైనా విలువ ఇచ్చి లోతుగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.




## ఉద్యమం చేయని వారికి భోగాలు...ఉద్యమ వీరులకు శాపాలు

**-తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడిన ఉద్యమకారుల పరిస్థితి దారుణంగా ఉందని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సుల్తాన్ యాదగిరి అన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రం లో వెలుగులు నింపేందుకు బ్రతుకులు ఫణంగా పెట్టామని అన్నారు. ఉద్యమకారుల జీవితాలు, బ్రతుకులలో చీకట్లు కమ్ముకున్నట్లు పేర్కొన్నారు. ఉద్యమం కు ఎలాంటి సంబంధం లేని వారు నేడు భోగాలు అనుభవిస్తున్నారని అన్నారు.ఉద్యమం చేసిన ఉద్యమ వీరులకు శాపాలతో జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఉద్యమకారులకు పింఛన్ ఇచ్చి గౌరవించాలని సూచించారు.తెలంగాణ కేసీఆర్ నియంత పాలనలో అంతమెందని అన్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు. ఇక తప్పదు మళ్లీ ఉద్యమ గళం విప్పాల్సిందే అని అన్నారు. అమరులైన వీరుల కుటుంబాలకు ఐక్యవేదిక అండగా నిలుస్తుందని అన్నారు. స్వరాష్ట్రంలో ఫలాలు అందించే వరకు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల మాతృవియోగం కు గురైన ఎం శ్రీనివాసరావును పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు బత్తుల సోమయ్య, జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు,వెంకట నారాయణ,తీగ రాములు, బిక్షం,వెంకటనారాయణ, రాజేష్,వెంకటేశ్వర్లు,కే లలిత పాపయ్య,చావా రమేష్,సత్యం,నారాయణతదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలి

## -రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## -గణేష్ శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి, -గణనాథులను దర్శించుకున్న మంత్రి





**ఖమ్మం, సెప్టెంబర్ 15:**

వినాయక నిమజ్జనం సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం ఖమ్మం నగరంలో పలు ప్రాంతాల్లో ప్రతిష్టించిన గణనాథులను రాష్ట్ర రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌరసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. మంత్రి ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి గొల్లగూడెం రోడ్ లోని శ్రీ సత్యసాయి నగర్, శ్రీనివాస్ నగర్, ముస్తఫా నగర్, విద్యా నగర్, టి.డి.పి. కార్యాలయం రోడ్, వి.డి.ఓస్ కాలని, ఎఫ్.సి. ఐ. గోడౌన్, ఖమ్మం రూరల్ లోని పెద్ద తండ, శ్రీరామ్ నగర్ కాలని -2 లోని గణేష్ మండపాల్లో ప్రతిష్టించిన గణానాథులను దర్శించి పూజలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు నవరాత్రులుగా వినాయకున్ని భక్తిశ్రద్ధలతో పూజించారని, ఆ వినాయకుడు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు అనేక ఆకాంక్షలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోరికలు, ఆశలు నెరవేర్చేలా ఆ వినాయకుడు ప్రభుత్వానికి అవసరమైన శక్తి సామర్థ్యాలు అందించాలని, భగవంతుడైన వినాయకుని ఆశీస్సులు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వినాయక నిమజ్జనాన్ని అందరు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా యువత అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాలను నివారించాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల నరేందర్, రాపర్తి శరత్, దొడ్డా నగేష్, నాయకులు తుళ్ళూరు బ్రహ్మయ్య, కొప్పుల చంద్ర శేఖర్, షేక్ మియా భాయ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం గొప్ప ప్రజాస్వామ్యవాదిని కోల్పోయింది

## -ప్రముఖ ప్రజా వైద్యులు చీకటి భారవి, సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు

**వైరాసూర్యమేజర్ న్యూస్:**

దేశం గొప్ప నాయకుడిని, ప్రజాస్వామ్యవాదిని కోల్పోయిందని ప్రముఖ ప్రజా వైద్యులు డా. చీకటి భారవి, బొడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. స్థానిక బోడేపూడి భవనంలో బోడేపూడి కళానిలయం వైద్య శిబిరం ఆధ్వర్యంలో పోరాట యోధుడు, రాజనీతిజ్ఞుడు, అపార ప్రజ్ఞాశాలి, ఉత్తమ పార్లమెంటేరియన్ సిపిఐ(యం) అఖిల భారత ప్రధానకార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరీ సంతాప సభ జరిగింది. వాటికి పరిష్కార మార్గాలను ఏచూరీ చూసించేవారని, మతతత్వ రాజకీయాలు దేశానికి ఎంత ప్రమాదమో ఎప్పటికప్పుడు తెలియజేస్తూ, వాటి ప్రభావాన్ని తగ్గించే కృషి చేశారని అన్నారు. మతతత్వ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా లౌకిక రాజకీయాలను ముందుకు తీసుకురావడానికి సీతారాం ఏచూరీ చివరి వరకూ కృషి చేశారని అన్నారు. ఏచూరీ అకాల మరణం కేవలం వామపక్ష , కమ్యునిస్టు ఉద్యమాలకే కాక మొత్తం దేశానికి తీవ్రమైన లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందం డా.పిల్లలమర్రి సుబ్బా రావు, డా. జట్ల రంగారావు, వైద్య శిబిరం వాలంటీర్లు సుంకర సుధా కర్, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, అనుమోలు రామారావు, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, కంభంపాటి సత్యనారాయణ, పాసంగులపాటి చలపతిరావు, మందడపు నాగేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, తాటి కృష్ణకుమారి, పూనాటి సూరయ్య పాల్గొన్నారు.

# గంగ ఒడికి గణేషుడు

## -గణపయ్యకు ఘనంగా వీడ్కోలు

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలో వీధి వీధిన వెలిసిన పార్వతి తనయుడు తొమ్మిది రోజులు పాటు విశేష పూజలు అందుకుని ఆదివారం గంగమ్మ వడికి చేరాడు.కరిముకుని సేవలో తరించిన భక్తజనులు గణపయ్యకు మేళతాళాలతో, తప్పు వాయిద్యాలతో ,రంగులు చల్లుకుంటూ,బాణాసంచ పేల్చుకుంటూ, డీజే డాన్సులతో కోలాట నృత్యాలతో ఆడ,మగ,చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి తమ పురవీధుల గుండా గణపయ్యని ఊరేగింపుగా తీసుకొని వెళ్లి,వెళ్ళి మళ్ళీ రావయ్య అంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. వద్ద భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కుర్నవల్లి గ్రామంలో కనివిని ఎరుగని రీతిలో గ్రామస్తులు గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## -ఖమ్మంకు చేరుకున్న దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర బృందం




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రారంభించిన 33 జిల్లాల చైతన్య యాత్రలో భాగంగా దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల యాత్ర బృందం ఆదివారం ఖమ్మంకు చేరుకున్న సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు ఘన స్వాగతం పలికారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫారం చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ పాల్గొని మయూరి సెంటర్ అమరవీల స్థూపం వద్ద అమర వీరులకు నివాళు లర్పించారు . అనంతరం ఈనెల 27వ తేదీన సికింద్రాబాద్ హరి హర కళ భవనంలో జరిగే ఉద్యమకారుల సన్మాన కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు . ఉద్యమకారులందరికీ సన్మానం , గుర్తింపు కార్డులను జారీ చేయడం జరుగుతుందని అన్నారు .33 జిల్లాల ఉద్యమకారులు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , పెన్షన్ 25 వేల రూపాయలు , ఉద్యమ కారుల గుర్తింపు కార్డు లు జారీ చేయడంతో పాటు ఉద్యమకాల సంక్షేమ బోర్డు కు పదివేల కోట్లు బడ్జెట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు . ఉద్యమ పార్టీ మోసం చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చారని , మేనిఫెస్టో లో కూడా పెట్టి అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడచిపోతున్నప్పటికీ అతీ గతీ లేదని ఆవేదన వ్యక్తంచేశారు . తమ న్యాయమైన డిమాండ్లను నెరవర్చాలని లేని యెడల మరో పోరాటం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు . అమరవీరుల స్తూపం వద్ద నుండి బాబురావు పెట్రోల్ బంక్ వరకు ర్యాలీగా వెళ్లారు . ఈ కార్యక్రమంలో అర్వపల్లి విద్యాసాగర్ , పసుపులేటి నాచరయ్య , పగడాల నరేందర్ , బచ్చల పద్మాచారి , రవిచంద్ర చౌహాన్ , షేక్ నాగుల్ మీరా , నందిగామ జానీ , మంచి కంటి నరేష్ , లింగన్న బోయిన సతీష్ , రాచమల్ల ఉమా యాదవ్ , రెడ్డి బోయిన వరలక్ష్మి , మోదుగు ఆశీర్వాదం , పాలకుర్తి కృష్ణ , కొప్పెర జానకి రాములు , భూక్య శ్రీనివాస్ నాయక్ , వసీం , నేలవెల్లి వెంకటేశ్వరరావు , అబ్బాస్ , కొంర్రు రజిని కాంత్ , బురాన్ , ఆసిఫ్ , దరిపల్లి వీరబాబు , సీతారాములు , భట్టు రాజేంద్ర నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , కర్ణాకర్ గౌడ్ , పెళ్లూరి విజయ్ కుమార్ , అడప ప్రవీణ్ , బాలిని భాస్కర్ రెడ్డి , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , ఎర్ర గంగాధర్ , కామనీ అనంతలక్ష్మి , ధనలక్ష్మి , స్వరూప , కృష్ణవేణి , పాగి వెంకన్న కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

# వినాయక లడ్డు రూ.8 వేలకు కైవసం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని మోటాపురం వినాయక మండపంలో నిర్వహించిన లడ్డు వేలం పాట రూ.8 వేల కు గ్రామానికి చెందిన చావా వెంకటేశ్వర్లు దక్కించుకున్నారు. గ్రామంలో ఆదివారం నిర్వహించిన వినాయక ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.అదే విధంగా మండపం లోని కలశం ను గ్రామానికి చెందిన సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు-మాలతీ దంపతులు రూ.5.016 లకు సొంతం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నిర్వహకులు భాగం మురళీ,చావా హరి తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం జరిగేలా చూస్తా - చిట్యాల శ్వేత

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

మహిళల సమస్యలపై కమిషన్ లో చర్చించినానంతరం బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని అందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు , వీరనారి చిట్యాల ఐలమ్మ మనవరాలు, చిట్యాల ఐలమ్మ ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు ఇటీవల తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమితులైన చిట్యాల శ్వేత తెలిపారు. ఆదివారం హెూటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాలులో చిట్యాల శ్వేత ను వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తొలుత దివంగత మహనీయుల చిత్రపటాలకు , ఇటీవల మృతి చెందిన యువ శాస్త్రవేత్త నూనావత్ అశ్విని, తండ్రి మోతిలాల్ మృతి పట్ల నివాళులర్పించారు. అనంతరం ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ రెహానా బేగం , యుగం ఫౌండేషన్ చైర్మన్ , పిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ వారసురాలిగా శ్వేత మహిళల సమస్యల పట్ల సానుకూల వైఖరితో వారి సమస్యల సాధనకు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా కమిషన్ సభ్యురాలు గా శ్వేతను నిర్మించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిట్యాల శ్వేత మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ వారసురాలిగా మాత్రమే కాకుండా ఒక మహిళగా తనపై బాధ్యత ఉందన్నారు. మహిళల సమస్యల అంశంలో రాగద్వేషాలకు అతీతంగా పనిచేస్తానన్నారు. కాగా ఐదుగురు వరద బాధితులకు ఆశయ సాధన



సమితి ఆధ్వర్యంలో అతిథులు 25 కేజీల బియ్యం బస్తాలను అంద చేశారు. సమితి ఉపాధ్యక్షురాలు , ఆఫీస్ ఇన్చార్జి త్రివేణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, గౌరవ అధ్యక్షురాలు షేక్. నజిమా వీరనారీమణుల ఆశయ సాధన సమితి షేక్ నజీమా, జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్రబాయి, గౌరవ సలహా దారులు పుల్లూరు నాగయ్య, అధికార ప్రతినిధి బానోతు ఝాన్సీ, ప్రధాన కార్యదర్శి ఝాన్సి, సభ అధ్యక్షురాలు త్రివేణి, జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి, జిల్లా కార్యదర్శి స్పందన, ఉపాధ్యక్షురాలు కల్పన, జిల్లా సహాయ కార్యదర్శి జాన్ బీ, జిల్లా నాయకురాలు రేణుక, శ్రీలత, భవాని, లలిత, ఉష, కళాకారుల బృందం కొమ్ము రమ, ఫక్రుద్దీన్, వీరన్న నాయక్ , పోదిల.సతీష్, రవీందర్ నాయక్, సత్యనారాయణ,అంజమ్మ, నాగమణి, శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

# సమాజంకు తిరిగి ఇవ్వాలనే ఆలోచన గొప్పది

## - ఏఆర్ ఎసిపి ఎన్.నర్సయ్య
## - వరద బాధితులకు సంకల్ప సాయం
## - నిత్యావసరాలు, దుప్పట్లు పంపిణీ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

సమాజం నుండి సాయం పొందడమే కాదు.. అదే సమాజం కష్టాల్లో ఉన్నప్పుడు చేతనైన సహాయం చేయాలనే ఆలోచన సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ, తలసేమియా చిన్నారులకు రావడం గొప్పది అని ఏఆర్ ఎసిపి ఎన్.నరసయ్య అన్నారు. ఆదివారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మున్నేరు వరద బాధితులకు ధంసలాపురం వద్ద నిత్యావసరాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన ఎసిపి నర్సయ్య మాట్లాడుతూ, వరదలతో సర్వం కోల్పోయిన బాధితులకు దాతలు చేస్తున్న సాయం వెలకట్టలేనిది అని అన్నారు. రక్తం, మందుల కోసం ఇబ్బందులు పడుతున్న సంకల్ప సంస్థ, తలసేమియా చిన్నారులు ఈ విపత్కర పరిస్థితుల్లో వరద బాధితుల కోసం చేయిచేయి కలిపి అందిస్తున్న సహాయం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం అని కొనియాడారు. రూ.1 లక్ష విలువైన సరుకులు, దుప్పట్లు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు పి. అనిత, పి.పావని, పి.ఉదయ భాస్కర్, పి.రవిచంద్ర, పి.వంశి కిరీటి, ఎన్.ఉపేందర్, కృష్ణ, హరీష్, బాబూరావు, తలసేమియా చిన్నారులు పాల్గొన్నారు.

# బి జే.పి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

## - ప్రతీ ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు చేయించాలి

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

బి.జే.పి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని బి.జే.పి రాష్ట్ర సభ్యత్వ ఇన్చార్జి తెలిపారు.బీజేపీ ఖమ్మం జిల్లా సభ్యత్వ పర్వం బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు బెల్గాం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర సభ్యత్వ ఇంచార్జ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లాలో సుమారు రెండు లక్షల పైన సభ్యత్వ నమోదు జరగాలని, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి భారతీయ జనతా పార్టీ కుటుంబంలో సభ్యులు కావాలని కోరాలని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం సాధ్యమవుతుందని అన్నారు.ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకున్నందునే భారతీయ జనతా పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేసి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులను భారతీయ జనతా పార్టీ నుండి గెలిపించడం జరిగిందని, మన పార్లమెంట్ సభ్యులు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కోట్లాది రూపాయలు నిధులు తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తున్నారని, ఇటువంటి సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు.వచ్చిన కార్యకర్తలతో అభయ్ పాటిల్ పార్టీ ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర క్రమశిక్షణ సంగం కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని




కార్యకర్తలు ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని ఒక అవకాశం గా తీసుకొని ప్రజల వద్దకు చేరుకోవాలని కార్యకర్తలు కృషి చేస్తే తెలంగాణలో అధికారం మనదే అని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఖమ్మం జిల్లా లో పార్టీ విజయ ఢంకా మోగించాలి అంటే కార్యకర్తలు అందరూ కూడా ఈ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొని లక్ష్యాన్ని చేరుకోవాలని, ఈ సభ్యత్వ నమోదులో జిల్లా పార్టీ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నదని వారు అన్నారు. కార్యకర్తలు కృషి చేస్తే ఎలా ఉంటుందో పార్లమెంట్ ఎన్నికలలో చూ పించామని ఖమ్మం జిల్లాలో రాబోయే కాలంలో గెలుపే లక్ష్యం గా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు ఖమ్మం జిల్లా ఇన్చార్జి యడ్ల అశోక్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామ్లింగేశ్వరావు, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, నున్న రవి, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతుడు మైనార్టీ.. ఎస్.కె గౌసుద్దీన్

## -గణేష్ ఉత్సవాలకు వితరణ



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్15) మండలంలోని కులమతాలకు అతీతంగా హిందు,ముస్లిం, క్రిస్టియన్ పండుగల సమయంలో పేదలకు సాయం చేస్తూ బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకులు ఎస్.కె.గౌసుద్దీన్ శభాష్ అనిపించుకుంటున్నాడు. అపధలో ఉన్న వారికి తానున్నానంటూ ముందుకు వచ్చి సాయం చేస్తున్నాడు. ఆదివారం కారేపల్లి బీసీ కాలనీలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్దకు వచ్చిన గౌసుద్దీన్ గణేష్ మండపానికి విరాళంగా రూ.5వేలు అందజేశారు. ఈసందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ మానవులంతా ఒకటే అని కులమతాలకు అతీతంగా కారేపల్లిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిత్యం పేదలకు అనేక విధాలుగా సేవలందిస్తున్న గౌసుద్దీన్ ను ప్రతి ఒక్కరు, కొనియా డుతున్నారు ఈకార్యక్రమంలో దానబోయిన సమ్మయ్య,చింతల కృష్ణ, సాలయ్య, జంగ వెంకటేశ్వర్లు,రాథోడ్ రమేష్, రామసాని వాసు, మే కల నరేష్, సురేష్, తెలకలపల్లి శ్రీను, మఖరోజ్(బూద్) పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో హెూంగార్డుకు తీవ్రగాయాలు...

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్15)విధుల నిమిత్తం ఖమ్మం వెళ్తున్న హెూంగార్డు రోడ్డుప్రమాదంలో తీవ్రం గా గాయపడిన ఘటన ఆదివారం కారేపల్లి మండలం చీమలవారిగూడెం వద్ద చోటుచేసుకుంది .గ్రామస్తులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఇల్లందు మండలం ముకుందాపురం (కొమ్ముగూడెం)కు చెందిన చందర్ తన అత్తగారి ఊరైన కారేపల్లి మండలం మాధారంలో ఉంటూ



ఖమ్మంలో హెూంగార్డు విధులు నిర్వరిస్తు న్నాడు.శనివారం విధులకు వెళ్లటానికి మోటర్ సైకిల్పై బయలు దేరిన చందర్ చీమలవారి గూడెం మూలమలుపు వద్ద రోడ్డుపై అపస్మా రక స్థితిలో పడి ఉన్నాడు. దీనిని చూసిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు కబురు చేసి ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. మూల మలుపు వద్ద మోటర్ సైకిల్ అదుపుతప్పి పడి ఉంటుందని భావిస్తున్నారు.

# సీపీఆర్ చేసి మహిళను కాపాడిన కానిస్టేబుల్

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్15)భార్య భర్తల మధ్య తగాదాలతో క్షణికావేశంలో ఉరి వేసుకుని అపస్మారక స్థితిలో ఉన్న మహిళను కారేపల్లి బ్లూకోర్టు కానిస్టేబులు సీతారాములు సీపీఆర్ చేసి కాపాడిన ఘటన కారేపల్లి మండలంలో ఆదివారం జరిగింది. మండలంలోని ఓ తండాకు చెందిన భార్యభర్తలు గొడవ పడ్డారు. ఆ సమయంలో మహిళ 100 కి ఫోన్ చేసింది. దీంతో కానిస్టేబుల్ సీతారాములు, 100 డ్రైవర్ సైదులు ఆ ప్రాంతానికి వెళ్ళగా ఇంట్లో మహిళ ఉరివేసుకోని ఉంది. ఇంటి తలుపు తీసి లోనికి వెళ్ళిన పోలీసులు మహిళను దించి సీపీఆర్ చేశారు. వెంటనే ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. దీంతో మహిళ ప్రాణాలతో బయట పడిరది. మహిళను కాపాడిన కానిస్టేబుల్ సీతారాములు, డ్రైవర్ సైదులు ను తండా వాసులు అభినందిస్తున్నారు.

# సింగరేణిలో గణేష్ మండపాల వద్ద అన్నదానాలు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్15) మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద కమిటీ సభ్యులు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కారేపల్లిలోని భరత్‌నగర్, పాతశివాలయం, బీసీకాలనీ, కారేపల్లి క్రాస్ రోడ్, భాగ్యనగర్‌తండా అంజనేయస్వామి ఆలయ మండపం, దుబ్బతండా, మేకలతండాలలో అన్నదానం జరిగాయి. అన్నదానాలను సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్. రాజారాం లు ప్రారంభించారు. మండపాల వద్ద పోలీసులు అధికారులు పూజలు నిర్వహించారు. ఎర్రబోడులో గణేష్ మండపం వద్ద పాటలు, నృత్య పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), తోగరు రమేష్, షఫీ, హనీఫ్, ఆదెర్ల రాములు, తోగర శ్రీను, బీఆర్ఎస్ నాయకులు సోమదుల నాగరాజు, గౌసుద్దీన్ తదితరులు పాల్గన్నారు.ఘనంగా గణేష్ నిమజ్జనంమేకలతండా, రావోజీతండా గ్రామాలలో గణేష్ నిమజ్జనంను నిర్వహించారు. యువకులు నృత్యాలు చేస్తూ గణేషుడిని ఊరేగించి బుగ్గవాగు, చెరువులలో నిమజ్జనం చేశారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఐ, ఎస్ఐ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెనుబల్లి గ్రామంలోని తూర్పు బజారులో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో భక్తులకు మహా అన్నదాన ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తి లింగయ్య, వియ్యం బంజర్ ఎస్సై వెంకటేష్ హాజరయ్యారు. గణేష్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహా అన్నదాన ప్రసాదాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొర్రా కోటేశ్వరరావు,మల్లెల రాజా,చిలక బత్తుల చెన్నారావు, బొర్రా కనకారావు,మోదుగుమూడి నరసింహారావు,మల్లెల కృష్ణ,బొర్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మండలలో గణేష్ మండపాల వద్ద అన్నదానాలు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్15)మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద కమిటీ సభ్యులు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కారేపల్లిలోని భరత్‌నగర్, పాతశివాలయం, బీసీకాలనీ, కారేపల్లి క్రాస్ రోడ్, భాగ్యనగర్‌తండా అంజనేయస్వామి ఆలయ మండపం, దుబ్బతండా, మేకలతండాలలో అన్నదానం జరిగాయి. అన్నదానాలను సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం లు ప్రారంభించారు. మండపాల వద్ద పోలీసులు అధికారులు పూజలు నిర్వహించారు. ఎర్రబోడులో గణేష్ మండపం వద్ద పాటలు, నృత్య పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), తోగరు రమేష్, షఫీ, హనీఫ్, ఆదెర్ల రాములు, తోగర శ్రీను, బీఆర్ఎస్ నాయకులు సోమదుల నాగరాజు, గౌసుద్దీన్ తదితరులు పాల్గన్నారు.ఘనంగా గణేష్ నిమజ్జనం మేకలతండా,



రావోజీతండా గ్రామాలలో గణేష్ నిమజ్జనంను నిర్వహించారు. యువకులు నృత్యాలు చేస్తూ గణేషుడిని ఊరేగించి బుగ్గవాగు, చెరువులలో నిమజ్జనం చేశారు.

# పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ను సన్మానించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–

నూతన పీసీసీ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ కు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను టీపీసీసీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీని శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ పీసీసీ చీఫ్ గా బీసీ నాయకుడి నియామకంతో తెలంగాణ రాజకీయాల్లో పలు మార్పులు ఖాయమన్నారు. రాష్ట్రంలో బీసీలకు అవకాశాలు మెరుగవ్వాలని, పార్టీ కోసం కష్టపడిన వాళ్లకు పదవుల పంపిణీలో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. పీసీసీ చీఫ్ గా బీసీ నాయకుడి నియామకానికి సహకరించిన కాంగ్రెస్ అధిష్టానానికి, అగ్రనేతలకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ దీపదాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పీసీసీ చీఫ్ గా బీసీని నియమించడం రాష్ట్రంలో కొనసాగుతున్న సామాజిక మార్పును, కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎజెండా అయిన సామాజిక న్యాయాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన



అన్నారు. పీసీసీ అధ్యక్షులుగా బీసీ నియామకంతో తెలంగాణలో అట్టడుగు వర్గాలకు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు పెరుగుతాయని ఆయన ఆశాభావం పెరిగిందన్నారు.

# కొండెక్కిన కూరగాయల ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో రేట్లు ఎలా ఉన్నాయంటే..



సూర్య మేజర్ న్యూస్....

వర్షాలు ఆగాయి.. వరదలు తగ్గాయి. సామాన్యుడికి కష్టాలు పెరిగాయి. వరద నష్టం కూరగాయలపై పడింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో మరోసారి కూరగాయల ధరలు కొండెక్కాయి.సామాన్యులు కొనే పరిస్థితి లేకుండా పోతుంది. భారీ వర్షాల కారణంగా చాలా చోట్ల పంట నష్టపోవడంతో.. దిగుబడి తగ్గింది. దీంతో కూరగాయల ధరలు మండిపోతున్నాయి.. దాదాపు అన్ని రకాల కూరగాయల ధరలు సెంచరీకి చేరువయ్యాయి. ఈసీజన్‌లో అందరికి అందు బాటులో ఉండే కూరగాయాలు, ఆకుకూరల ధరలు.. భారీ వర్షాల కారణంగా పెరిగిపోయాయి. ముందు ముందు.. మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారస్థులు చెబుతున్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలు కురిసాయి. దీంతో కూరగాయల సాగు దెబ్బ తీసింది. గణనీయంగా కూరగాయల దిగుబడి తగ్గింది. చాలాచోట్ల కూరగాయల తోటలు మునిగిపోయాయి. మరికొన్ని కోట్ల వరదలకు కొట్టుకుపోయాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో అన్ని రకాల కూరగాయాల ధరలు నలభై శాతం వరకు పెరిగాయి.టామాటాలు రూ.40 నుంచి 50 వరకు పలుకుతుండగా.. పచ్చి మిర్చి కిలోకి 70.. చిక్కుడు కిలో 100, బీరకాయ 80, బెండకాయ 70, క్యారెట్ వంద, కాకరకాయ 80, క్యాలీఫ్లవర్ 80, ఆకుకూరలు కట్ట 20, కొత్తిమీర, పుదీనా కట్ట 50నుంచి 100 పలుకుతోంది. గతంలో మూడు వందల రూపాయల కూరగాయలు కొనుగోలు చేస్తే వారానికి సరిపడా వచ్చేవి.. ఇప్పుడు.. కనీసం రెండు రోజులకి కూడ సరిపోయే కాయగూరలు రావడం లేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లిగడ్డలు కూడా కిలో 60 నుంచి 70 పలుకుతున్నాయి.ఈ ధరలు కొత్త పంటలు వచ్చే వరకూ కంటిన్యూ అవుతాయని వ్యాపారస్తులు చెబుతుతున్నారు. ఈ నేపథ్యంలో కూరగాయల ధరలు సామాన్యుడికి అందుబాటులోకి వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష్మీ గణపతి హెూమం





అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)- వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణపతి మండపాలలో కమిటీ సభ్యులు స్వామివారికి రోజుకొక అలంకరణ చేస్తూ భక్తులకు దర్శనమిస్తున్నారు. మండల కేంద్రంలో మదర్ తెరిసా యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలో శనివారం రాత్రి భక్తిశ్రద్ధలతో లక్ష్మీ గణపతి హెూమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు హెూమంలో పాల్గొని సమిధలు ఆవు నెయ్యిని సమర్పించారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా యజ్ఞాచార్యులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ గణపతి హెూమం అనేది దేవుని నుండి దైవిక ఆశీర్వాదం కోసం గణేశుడికి అంకితం చేయబడిన సాంప్రదాయ హిందూ ఆచారం, ఏదైనా పనిని ప్రారంభించాలన్న పూర్తి అవ్వాలన్న గణపతి హెూమం చేయడం శుభసూచకం, హెూమం చేసిన, తిలకించిన భక్తులకు గణపతి కటాక్షం తో పాటు లక్ష్మీదేవి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. ఆదివారం కమిటీ సభ్యులు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు 13వ గణనాథుని దర్శించుకున్న కౌన్సిలర్ సిలివేరి అనిత దంపతులు



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- పట్టణంలో గణపతి నవరాత్రి వ ం ెహూ త్స వా ల ం భక్తిశ్రద్ధలతో ఘనంగా కొ న సా గు తు న్నా యి. ఆదివారం 13వ వార్డు గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు, పార్టీ ఫౌండర్ సిలివేరి సత్యనారాయణ, సతీమణి 12వ వార్డు కౌన్సిలర్ అనితలు పాల్గొని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన అన్నమహా ప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సకల శాస్త్రాలకు అధిపతిగా బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా భక్తి శ్రద్ధలతో హిందువులు గణనాథున్ని ఆరాధిస్తారని అన్నారు. జ్ఞానం, లక్ష్య సాధన, నైతిన విలువలు, ప్రకృతి పరిరక్షణ వంటి సుగుణాలకు వినాయక చవితి పండుగ మనకు నేర్పుతుందని పేర్కొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరిసేలా, ఆనందంతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. సుఖ శాంతులతో జీవించేలా, ప్రజలందరికీ ఆ ఏకదంతుని దీవెనలు అందాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు 13వ వార్డు బస్తీ పెద్దలు యువత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్నదానం భగవంతునికి అత్యంత ప్రీతికరమైనది

**రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- గణేశుని సమక్షంలో నిర్వహించే అన్నదానం భగవంతునికి అత్యంత ప్రీతికరమైనదని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచ మైసమ్మతల్లి దేవాలయంలో నిర్వహిస్తున్న బాలగణేశుని మండపం వద్ద, చాకలి బజార్ లో రజక యూత్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాలను కొత్వాల ప్రారంభించి, అనంతరం మాట్లాడుతూ అన్నదానం జరిగే చోట సర్వదేవతలు కొలువై ఉంటారన్నారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు మసనం శరత్ బాబు, వంగా రమేష్, పోసురి కిరణ్, పెనుగొండ వినయ్, కరుకుల సతీష్, రౌతు మల్లేష్, శంకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నిమ్మల పురుషోత్తం, మోహన్, బ్రహ్మం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా అన్నదాన కార్యక్రమాలు





ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు గుణంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు భగత్ సింగ్ సెంటర్లో ఏర్పాటుచేసిన మండపం వద్ద వ్యాపారస్తులు అనుమోల వెంకటేశ్వరరావు సువర్ణ దంపతులు, అలాగే అనంతోగు మండపం వద్ద వ్యాపారస్తులు కందిమళ్ళ బసవయ్య రాజ్యలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతలు మాట్లాడుతూ గణనాథుని మండపం వద్ద ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్సవం కమిటీ అలాగే గ్రామస్తులు అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వెంకటరెడ్డి వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు, అనుమోల వెంకటేశ్వరరావు, నరెడ్ల వెంకన్న సంక ప్రభాకర్, బూరుగడ్డ రాములు, నువ్వుల నరసింహారావు, దీకొండ మళ్ళేష్ గణేష్ ఉత్సవ కమిటీ పానుగంటి సతీష్, గణేష్, సంపత్, సాయి, పరమేష్, కిరణ్, వెంకటేష్, సందీప్ సాగర్ మద్దెల వెంకటేశ్వర్లు,సన్ని, మహేష్, బన్ని వినయ్, పాల్గొన్నారు.

## గణపతి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**గణేష్ ఉత్సవ కమిటీ జానంపేట**





పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని జానంపేట పంచాయతీ, కొత్త గుంపు గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల వేడుకల్లో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిసెల రామనాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకు ఘన స్వాగతం పలికారు. 25 ఏండ్లుగా కొత్త గుంపులో గణపతి ఉత్సవాలు జరుపుతున్నామని గణపతి ఉత్సవ కమిటీ వివరించారు. రామనాథం, అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగి వెలుగులు నిండాలని, ప్రకృతి కరుణించి విపత్తులు రాకుండా, పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. మహాగణపతి ఆశీస్సులు ప్రజలఅందరిపై ఉండాలని కోరారు. అనంతరం కొత్త గుంపు గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో అన్నదాన కార్యక్రమానికి సుమారు 800 మందికి పైగా హాజరై, అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్టు శ్రీను, చలసాని ప్రవీణ్, గండెం లక్ష్మీనారాయణ, పత్తి ఉపేందర్, అన్నం రమేష్, చలచాని రాకేష్ వర్మ, పత్తి ఉమేష్, గాండ్ల వెంకన్న, పామర్తి తిరుపతి, అత్తె లక్ష్మీనారాయణ, సుతారపు వీరన్న, గాండ్ల అశోక్, కందుకూరి సమయ్ తదితర సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం-సిఐటియు



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణిలో జరుగుతున్న పరిణామాల గురించి, ఇటీవల పత్రికలలో వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. గత టిఆర్ఎస్ పార్టీ హయాంలో ఒక పార్లమెంట్ సభ్యుడు ఫోన్ చేస్తే ఎత్తలేదని చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను ట్రాన్స్ఫర్ చేయడంతో భయపడిన అధికారులు పాలనా నిబంధనలను గాలికొదిలేసి ప్రజా ప్రతినిధులు అడుగులకు మడుగులు ఒత్తడంతోనే పాలన సాగించారు. దీని ప్రభావం ఉత్పత్తి ఉత్పాదకత మీద పడడంతో పనులన్నీ అవుట్సోర్సింగ్ కు అప్పజెప్పడం మొదలుపెట్టారు. దీని ప్రభావం కార్మికుల సమస్యల పరిష్కారం మీద కూడా పడి యాజమాన్యం గుర్తింపు సంఘం మాట కూడా ఖాతరు చేయకుండా, సింగరేణి యాజమాన్యం కేవలం ముఖ్యమంత్రి చెబితేనే సమస్యలు పరిష్కారం అయ్యే స్థితికి నెట్టబడుతుందని అన్నారు . దీని ఫలితంగా కార్మికులలో కార్మిక సంఘాల పట్ల చివరికి టీఆర్ఎస్ పార్టీ మీద కూడా పడి అసెంబ్లీ ఎన్నికలలో కోల్ బెల్ట్ ఏరియాలోని అన్ని స్థానాల్లో టిఆర్ఎస్ ఓడిపోయింది. ఈ పరిణామాలను ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సరిగా అర్థం చేసుకున్నట్లు కనబడదం లేదు. ప్రజాప్రతినిధులతో పాటు గుర్తింపు సంఘంపై అసంతృప్తి చెందడం వల్లే డైరెక్టర్ (పా) ను బాధ్యతల నుండి తప్పించామని చైర్మన్ పత్రికల ద్వారా తెలిపారు. అంటే సింగరేణిలో పోతరాజులు మళ్లీ వస్తున్నాయనే ఆందోళన కార్మికుల్లో వ్యక్తం అవుతున్నది. పాలసీ విధానాల వరకే ప్రభుత్వం పరిమితమైతే అది సింగరేణి పరిశ్రమ అభివృద్ధికి ఆరోగ్యకరమైన కార్మికుల ఉద్యమానికి కూడా మంచిది. అలా కాకుండా రోజువారి పాలనలో కాంట్రాక్టర్లు ప్రజాప్రతినిధులు, పైరవీకారుల జోక్యం పెరిగితే గతంలో ఉన్న పరిస్థితి ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉన్నదని సిఐటియుగా మేము అభిప్రాయపడుతున్నామని అభిప్రాయ వ్యక్తం అవుతుంది. ఇది పారిశ్రామిక సంబంధాలకు, ఉత్పత్తికి ఆటంకం కలిగి పరిశ్రమ మునగడకు కార్మిక శ్రేయస్సుకి మంచిది కాదని ఈ విషయమై కార్మిక వర్గం చైతన్యం కావాలని సిఐటియు కోరుతున్నామన్నారు.

## కాలుష్య రహిత వాహనాలనే వాడాలి

**ఏకో తేజస్ షోరూం ప్రారంభోత్సవంలో చైర్మన్ దమ్మాలపాటి**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – కాలుష్య రహిత వాహనాలను వాడితే మానవాళి అనేక రుగ్మతల నుండి దూరం కావచ్చునని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ఎదురుగా ఏర్పాటుచేసిన ఎకో తేజస్ బైక్ షోరూం ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. పర్యావరణానికి హాని కలిగించకుండా అతి తక్కువ ధరలకే ఎలక్ట్రిక్ బైకులు అందుబాటులోకి తెచ్చిన ఎకో తేజస్ షోరూం వారికి చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ వాహనాలకు రిజిస్ట్రేషన్, పెట్రోల్ అవసరం లేదని చార్జింగ్ పెట్టుకుని పర్యావరణానికి హాని కలిగించకుండా బైకులు నలుపుకోవచ్చని తెలిపారు. అనంతరం షోరూం అధినేత వెంకటేశ్వరరావు చైర్మన్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు, కటకం పద్మావతి, సిపిఐ నాయకులు సారయ్య, ఎకో తేజస్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా గణనాధుని దర్శించుకున్న గోపాల్ రెడ్డి





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గోపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా విగ్నేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.పడమట నర్సాపురం,దండుమిట్ట తండా,కాలనీ నర్సాపురం పలు చోట్ల ఏర్పాటు చేసిన గణేష్ మండప నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం విఘ్నేశ్వర స్వామి మండప ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.లేళ్ల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాధుని ఆశీస్సులతో మండల ప్రజలు పాడిపంటలు, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు లేళ్ళ గోపాల్ రెడ్డి, బాదావత్ హరీష్ కుమార్, నగేష్, బోరం రమేష్,పెద్దారపు చంద్రశేఖర్, మొగిలిచర్ల సాయి, వాసు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి సన్నిధిలో అమ్మవారికి కుంకుమార్చన



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – మండల కేంద్రంలోని పోలీస్ ఠాణాలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపంలో రామాలయం అర్చకులు లక్ష్మనాచార్యులు మహిళా భక్తులతో అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో స్థానిక ఎస్సై రతీష్ మౌనిక దంపతులు, ఏఎస్ఐ వెంకటరెడ్డి మంగమ్మ దంపతులు,హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి విజయ ,కానిస్టేబుల్ శ్రీను పూజ, ఉపెందర్ నవ్య దంపతులు పీటల మీద కూర్చొని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. గణనాధునికి వివిధ రకాల పిండి పదార్థాలతో నైవేద్యం సమర్పించి ప్రసాద వితరణ చేశారు. అనంతరం అందరికీ ఆయురారోగ్యాలు సుఖశాంతులు కలగజేయాలని గణనాథుడికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిత్య అధ్యయనశీలి ఏచూరికి నివాళి

### స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఏచూరి కి ఘన నివాళులు.



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలోని మంచికంటి భవన్ లో ఆదివారం అధ్యయనం స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఏచూరి సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్టడీ సర్కిల్ జిల్లా కన్వీనర్ ఏజె రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అమరజీ ఏచూరి నిరంతరం అధ్యయనం చేస్తూ సమాజ పరిణామక్రమాన్ని భౌతిక పరిస్థితులకు అనుగుణంగా అంచనా వేసి పోరాటాలకు శ్రీకారం ఎలా చుట్టాలి అనేది రూపకల్పన చేసి నూతన సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన మహనీయుడన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తలచి తోటి విద్యార్థులతో చర్చగోష్టులు చేసి ప్రపంచ మేధావులు రచించిన పుస్తకాలను అధ్యయనం చేసి తోటి విద్యార్థులకు వివరించేవారని, తను నిత్యం ఆచరిస్తూ కమ్యూనిజం సిద్ధాంతాన్ని అపోసన పట్టుకొని భావితరాలకు మార్గదర్శకం అయ్యారాన్నారు . మన భారతదేశంలో ఉన్న ప్రముఖులే కాక ప్రపంచంలో ఉన్న మేధావులు సైతం గర్వించదగ్గ గొప్ప సైబంతిక వేత్త అని అన్నారు. రాజకీయాలలో ప్రవేశం చేసి అంచలంచలుగా పార్లమెంటు సభ్యుడుగా ఎదిగిన సమయంలో బూర్జువా పార్టీలతో వస్తున్న అనేక సైద్ధాంతిక సమస్యలపై అవగాహన కలిగి ఉండే వారన్నారు. దేశం ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న సమయంలో.. ఒకవైపు మతోన్మాద భావాలు కలిగిన రాజకీయాలు మరోవైపు అన్ని వర్గాలపై భారాలు మోపే పాలకవర్గ విధానాలపై సమానంగా పోరాటాలు నిర్వహిస్తూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీలు సరైన మార్గంలో నడిచే విధంగా ఆలోచనలు చేయడంలో దిట్టగా ఆయన నిలిచారనీ అన్నారు. భావితరాలకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి సమస్యపై నిరంతరం అధ్యయనం చేసి స్పష్టమైన అవగాహనతో ముందుకెళ్లేలా ఆలోచన చేసేవారని ఆయన అన్నారు. అధ్యయనం పోరాటం నినాదాన్ని ఉనికిపుచ్చుకొని కడవరకు పోరాటాలు చేసే ఎర్రజెండా ను వదలకుండా చివరి కంటూ జనం కోసం పాటుపడిన ఒక మేధావిని ప్రపంచం కోల్పోయిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ భూక్య రమేష్ స్టడీ సర్కిల్ సభ్యులు కే సత్య , నందిపాటి రమేష్, ఉపేష్, రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని కొత్త గుంపు సెంటర్ ప్రాంగణంలో తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణనాథున్ని గణేష్ మండలి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా గుండాల ఊర చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త గుంపు గణేష్ మండలి సభ్యులు ముంజాల నరేష్, అర్రెమ్ నరసింహారావు, చీకటి సుధాకర్, మోకలి పాపారావు, కోరం వెంకటేష్, ఈసం రవి, తెల్లం కిరణ్, చీమల సుధాకర్, సనప రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డు న్యూ గొల్లగూడెంలో అన్నదాన కార్యక్రమం

### హాజరైన కౌన్సిలర్ రాజకుమారి



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెంలో గల్లీకా గణేష్ టీం ఏర్పాటు చేసిన వినాయక మండపము వద్ద 9వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి హాజరై మాట్లాడారు. వార్డు ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు. అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ విగ్నేశ్వరుని కరుణ తమ వార్డు ప్రజలపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, గల్లీ క గణేష్ టీం జగదీష్, సమీర్, సమీర్, అస్లాం, స్వరూప్, దుష్యంత్, వెంకటేష్, మౌలాలి, జ్ఞానేశ్వర్, సాత్విక్, సమ్మర్, హేమంత్, శ్రీరామ్, భరత్, మోహన్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న ఐఎన్ టీయుసి నాయకులు





**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ మార్కెట్ ఏరియా లో కోవులు దీరిన వినాయక మండపం ను ఐఎన్ టీయుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మిత్ర బృందంతో సందర్శించడం జరిగినది. ఐఎన్ టీయుసి నాయకులు సకినాల సమ్మయ్య ,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో స్వామి వారి అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం లో స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగినది. ఈ కార్యక్రమం లో పీవీకే 5పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, ఎస్,పిసిపిట్ సెక్రటరీ మోహన్ రెడ్డి, ఐఎన్ టీయుసి సీనియర్ నాయకులు సకినాల సమ్మయ్య, చిరంజీవి, రమాకాంత్, శ్రీనివాస్, జాడి ప్రసాద్, కృష్ణ గురుమూర్తి, సత్యనారాయణ, పూదరి. నర్సయ్య, కోలా హరీష్, చింటూ,కాంతత్మకూరి ముకేశ్, సాగర్ ,రాజమౌగిలి, ప్రవీణ్, భాను, శ్రీకాంత్,ఆలయ కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## కోంఢ్రు కన్నమ్మ దశదినకర్మలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** మండల పరిధిలోని తాళ్ళమడ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎంపీటీసీ కోంఢ్రు కన్నమ్మ దశదిన కర్మ కార్యక్రమం ఆదివారం కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా దశదిన కార్యక్రమంలో మండల రాజకీయ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని కన్నమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఖబ్రాస్తాన్‌కు స్థలం కేటాయించాలి

### మంత్రి పొంగులేటి వినతిపత్రం అందజేత



**కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** మున్సిపల్ పరిధిలోని ముస్లింల ఖబ్రాస్థాన్ నిండిపోవడం వలన కొత్త కబ్రస్థాన్ కొరకు పాత కొత్తగూడెంలోని ఖాళీ స్థలంలో ఖబ్రాస్తాన్ కేటాయించాలని మాజీ కౌన్సిలర్ షేక్ మసూద్ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గతంలో ఈ విషయంలో కొత్తగూడెం మున్సిపాలిటీ కౌన్సిల్లో తీర్మానం జరిగిందని మంత్రికి వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పాత కొత్తగూడెంలో ఖబ్రస్థాన్‌కి ఖాళీ స్థలం ఇస్తాన హామీ ఇస్తూ వెంటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి ఈ విషయం చెప్పి నెల రోజుల్లో ముస్లింలకు కబ్రస్తాన్‌కు ఖాళీ స్థలం కేటాయించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కొత్తగూడెం పట్టణ ముస్లిం సోదరులు పొంగులేటి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సలాం, అబ్దుల్ రహీం, అజీమ్ భాయ్, అబ్దుల్ వహీద్ (ముజ్జు), నదీముద్దీన్, శంషుద్దీన్, ఇమ్రాన్, అన్వర్ బాయ్ కలిమ్, ఇబ్రహీం, జానీ బాయ్, సోను వారి మిత్ర బృందం, పట్టణ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మేలుకొలుపు యాత్రను విజయవంతం చేయండి : గద్దల రమేష్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** హైదరాబాదులో మాజీ మంత్రివర్యులు ఏ,చంద్రశేఖర్ నివాసంలో ఆదివారం మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డా.పిడమర్తి రవి తో కలిసి మాదిగల మేలుకొలుపు యాత్ర కరపత్రాన్ని విడుదల చేయించిన మాదిగ జేఏసీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ పిలుపునిచ్చారు. సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డా: పిడమర్తి రవి ఆధ్వర్యంలో మాదిగల మేలుకొలుపు యాత్ర తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబర్ 19 నుంచి హైదరాబాదులో ప్రారంభం అవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎవరి జనాభా ఎంత ఉంటే వారికి అంత రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద కులమైన మాదిగలకు న్యాయం జరిగే విధంగా వర్గీకరణ పలాలు అందాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణపై కమిటీ వేయడం హర్షనీయమని, మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ఈనెల 19 నుంచి ప్రారంభమయ్యే మాదిగల మేలుకొలుపు యాత్ర రాష్ట్రంలో ఉన్న మాదిగలు విజయవంతం చేయాలన్నారు. ఈ మేలుకొలుపు యాత్ర కొత్తగా ఏర్పడిన 33 జిల్లాల కేంద్రంగా సాగుతుందని యాత్రకు మాదిగలంతా భద్రాద్రి జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలుపాలని మాదిగ సమాజానికి గద్దల రమేష్ విజ్ఞప్తి చేశారు.

## ఎలెక్ట్రీషియన్ (ట్రైనీ) కేటగిరి-1 పోస్టుల అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఎలెక్ట్రీషియన్ (ట్రైనీ) కేటగిరి–1 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము సింగరేణి మహిళా డిగ్రీ , పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. ‘133’ ఖాళీలకు గాను అర్హులయిన ‘178’ అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, ‘150’ మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది.సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) వెల్ఫేర్,ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్, జిఎం (ఈ,ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావులు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు.

## పద్మజ ఎంతోమంది విద్యార్థులకు విద్యాబోధన నేర్పి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా నిలిచారు

### పదవి విరమణ అభినందన సభలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని విద్యానగర్ కాలనీ హనుమాన్ ఫంక్షన్ హాల్ లో పద్మజ రాజా శ్రీనివాస్ పదవి విరమణ, 61వ పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పద్మజ 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా అనేకమంది విద్యార్థులకు మంచి విద్యను అందించి ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని, మొదట రామవరం లోని భారత్ పబ్లిక్ స్కూల్ సిబిఎస్ ఈ సిలబస్ లో సైన్స్ టీచర్ గా పనిచేసి ఆ తరువాత ప్రభుత్వ టీచర్ గా ఉద్యోగం పొంది అనేక ప్రాంతాలలో ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని, ప్రస్తుతం పాల్వంచలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవి విరమణ పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ బాధ్యులు డి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు వీరస్వామి, రాజు, పి శ్రీనివాస్, ప్రమీల, రాజకుమారి, సతీష్, రాజేశ్వరి, పాపయ్య, పద్మజా టీచర్ కుమారుడు భరద్వాజ్ , కోడలు లావణ్య, కుమార్తె హిమ బాల, అల్లుడు రాఘవ్ , సిపిఐ మహిళా సమైక్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు బరిగెల సంపూర్ణ, భారత్ పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థులు బరిగెల పద్మలత, బరిగెల భూపేష్, కంపెల్లీ నిర్మల,తదితరులు పాల్గొన్నారు.

## బోసిబోయిన సాయికృష్ణకు నివాళులర్పించిన సాబీర్ పాషా





### కుక్కల కృష్ణయ్య కుటుంబ సభ్యులకు పరామర్శ

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కాకర్ల గ్రామంలో అనారోగ్యంతొ చికిత్స పొందుతూ మరణించిన బోసిబోయిన సాయి కృష్ణ పార్థివ దేహాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సాయి కృష్ణ అంతిమయాత్రలో అయన పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతొ మరణించిన సిపిఐ సీనియర్ నాయకులు కుక్కల కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించి కుమారులు కుక్కల శీను బిక్షం లతో మాట్లాడారు. సిపిఐ పార్టీ కుక్కల కృష్ణయ్య కుటుంబ సభ్యులకు సీపీఐ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎస్ కె చాంద్ పాషా, కంపసాటి రామయ్య, కాకర్ల గ్రామ శాఖ కార్యదర్శి చిమట ముత్తయ్య, బెజవాడ సీతయ్యబెజవాడ వెంకటేశ్వర్లు, కంపసాటి నాగేశ్వరరావు, ముత్తి లింగం తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## పి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి(శ్రీనన్న) ట్రస్ట్ అధ్వర్యంలో పాల్వంచ మండలపరిధిలోని ఉల్వనూర్ పరిసర ప్రాంతాలలో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు కొత్తగూడెం నియోజకవర్గం నాయకులు ద్వారా నిత్యావసర సరుకుల కిట్లును ఆదివారం పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వూకంటి గోపాలరావు ,డిసిఎంఎస్ ఛైర్మెన్,రాష్ట్ర మార్క్ఫెడ్ ఎక్సఫిషయ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్ రావు,ఆళ్ళ మురళీ,పెద్ద బాబు,మార్కెట్ కమిటీ రాంబాబు,మండే వీరహన్మంతు రావు,శివా రెడ్డి,చీకటి కార్తీక్ ,దొప్పలపూడి సురేష్ బాబు,నరహరి, యర్రంశెట్టి ముత్తయ్య పరిపతి భద్రయ్య ,దేవర్గట్ల ప్రసాద్,తాండ్ర నాగబాబు,విప్లవ రెడ్డి,కోదురపాక శ్రీరాములు,బాలినేని నాగేశ్వరరావు,గౌస్ పాషా,సమ్మెట వెంకట అప్పారావు, ఇజ్జగాని రవిగౌడ్,బండి నాగరాజు,జోషి,పసుపులేటి ప్రభాకర్,నల్లగట్ల నవీన్,కృష్ణ మూర్తి,ముద్దంగుల మహేష్, దుగ్గిరాసి సతీష్, సందీప్ కొత్తగూడెం,పాల్వంచ పొంగులేటి శ్రీనన్న అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి - సిఐటియు

**కొత్తగూడెంసింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియూ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మచారి అధ్యక్షతన జరిగగింది. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు కమిటీ సమావేశంలో బీసీ డబ్ల్యు ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుతలనర్సింహారావు పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రభుత్వము ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలని నిర్ణయించడాన్ని తప్పుపట్టారు. దీనికి వ్యతిరేకంగా కార్మికులంతా సెప్టెంబర్ 23న హైదరాబాదులో జరిగే కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాకు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్మికులకు రక్షణగా ఉన్న సంక్షేమ పథకాలను బోర్డు ద్వారానే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యాలకు ఇచ్చే నష్టపరిహారాల స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పటం అన్యాయమని ఇది సంక్షేమ బోర్డును పూర్తిగా బలహీనపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర చట్టంలోని కార్మిక అనుకూల విధానాలను అమలు చేయాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్మికుల సంక్షేమం కోసం ఉద్దేశించిన సంక్షేమ




బోర్డులో కార్మికుల నిధులను అడ్డగోలుగా దారిమళ్లిస్తున్నారని గత ప్రభుత్వం రూ 1350 కోట్ల నిధులను అక్రమంగా దారిమళ్లించిందని ఆ నిధులను తిరిగి సంక్షేమ బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ద్వారానే కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోవటానికే ఇన్సూరెన్స్ కంపెనీలను ఆహ్వా నిస్తుందని ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుర్రం రాములు, ఈసపోను రాంబాబు, బూష రమేష్, నక్క సత్యనారాయణ, రుంజాసుధాకర్, బిల్లాముత్యాలరావు, బుద్దివెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల కష్టార్జిత సొమ్మును వృధా చేయకండి

### సి ఎస్ ఆర్ నిధులను ఎమ్మెల్యేలకు కేటాయించడం విరమించు కోవాలి

### ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం నేత కోట



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి కార్మికుల కష్టార్జిత సొమ్మును వృధా చేయొద్దని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం నేత కోట శివ శంకర్ డిమాండ్ చేసారు. ఏ మేరకు సంస్థ సీఎండీ కి పంపిన లేఖ ద్వారా పేర్కొన్నారు.సింగరేణి సొమ్మును 119 నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ఒక్కొక్క నియోజకవర్గానికి రూ 2కోట్లను ఇచ్చే ఆలోచనను విరమించు కోవాలని కోరారు.సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కార్మికులు బొగ్గు బావుల్లో కొన్ని వందల కిలోమీటర్ల లోతులో గాలి నీరు అందక విష వాయువులతో చెలగాటం ఆడుతూ, ప్రాణాలతో బయటికి వస్తామో లేదో తెలియక సింగరేణి కార్మికులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. సింగరేణి కార్మికుల కష్టాన్ని సింగరేణి కార్మికుల కష్టం ద్వారా వచ్చిన సొమ్మును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 119 నియోజకవర్గాలకు హైదరాబాద్ మినహాయించి మిగతా 118 నియోజకవర్గాలకు ఎమ్మెల్యేకు సింగరేణి సొమ్మును అప్పనంగా కట్టబెట్టే ఆలోచనను విరమించుకోవాలన్నారు.ఈ ప్రతిపాదనను వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని మిగతా రాజకీయ పార్టీలు అన్ని యూనియన్లు ఈ అంశాన్ని వ్యతిరేకించాలని, తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం యావత్ కోల్బెల్ట్ కార్మికులకు కార్మిక ప్రాంత ప్రజలకు విద్యార్థులకు యువతకు పిలుపునిచ్చారు.ఈ విషయంలో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సింగరేణి సొమ్మును కాపాడాలని కోరారు.

## సంక్షేమ బోర్డు పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాన్ని విరమించుకోవాలి

### ఈనెల 18 న చలో కలెక్టరేట్ జయప్రదం చేయండిలి

**కొత్తగూడెంసింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ భవన ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు నుంచి కార్మికులకు అమలు చేస్తున్న పథకాలను ప్రవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలని భవన నిర్మాణ కార్మిక నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటరు అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిఓసి జిల్లా కన్వీనర్ రావూరి ఉపేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎదులపురం గోపాలరావు, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ బోర్డు నుంచి కార్మికులకు అమలు చేసే ప్రమాద మరణం,సహజ మరణం,శాశ్వత అంగవైకల్యం,పాక్షిక అంగవైకల్యం మొదలగు వాటిని ప్రవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లకు పిలిచిందని తక్షణమే ఈ టెండర్లను రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు కనీస పెన్షన్ రూ 5వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా



ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ పోస్టులను భర్తీ చేసి నిర్మాణ కార్మికులకు సత్వరమే పథకాల అందే విధంగా కృషి చేయాలని, నియోజకవర్గ కేంద్రాల్లో ఏ ఎల్ ఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18న కలెక్టరేట్ కార్యాలయం ముందు జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎండి ఆలీముద్దీన్, సురేష్ కుమార్ ,భవన నిర్మాణ కార్మిక నాయకులు ప్రకాష్, వీరన్న, రాజిరెడ్డి, రామ్మూర్తి, రాజ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి గ్యాస్ పథకం పత్రాలను అందజేసిన కాంగ్రెస్ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మంజూరు చేసిన లబ్దిదారులకు గ్యాస్ అర్హత పత్రాలను మండల పరిధిలోని ఆకినేపల్లి గ్రామపంచాయతీ వెంకటరాజాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను అమలు చేసుకుంటూ ప్రజా సంక్షేమ ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందుతుందని ఆయన అన్నారు. రానున్న రోజులలో ప్రజలకు అన్ని విధాల సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

## స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్‌పై అధికారులతో జీఎం సమావేశం

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో అక్టోబర్ 2 నుండి 31 అక్టోబర్ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ను నిర్వహించే ప్రక్రియలో సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమానికి సంభంధించిన విధివిధానాలను చేయవలసిన పనులపై ఏరియా అధికారులతో ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో శుభ్రపరచ వలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించి పడవేయడం, సరియైన పద్ధతులలో రికార్డులను బద్రపరచడం, తదితర అంశాలపై ఏరియా అధికారులతో చర్చించి తగు సలహాలు, సూచనలు చేశారు. స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమములో సెప్టెంబర్ 17 నుండి 27 సెప్టెంబర్ తేదీ వరకు అవసరమైన క్లీనింగ్ చేసి బద్రపర్చవలసిన పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం, 02 అక్టోబర్ నుండి 31 అక్టోబర్ తేది వరకు గుర్తించబడిన టార్గెట్ లను పూర్తి చేయడం, క్లీనింగ్ ముందు , తరువాత పోటోలను తీయడం వాటి రికార్డ్స్ లను కోల్ మినిస్ట్రీ సైట్ నందు భద్రపరచాలని



వారు సూచించారు.ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ మోహన్, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామస్వామి, డిజియం(సివిల్)రవి కుమార్,ఇతర అధికారులు ధనుంజయ రెడ్డి, పులి పూర్ణ చందర్, క్రిస్టోఫర్, నాగరాజు నాయక్, దిలీప్ కుమార్, నాగేశ్వరరావు, శివకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోయిన సెల్ ఫోన్‌ను అప్పగించిన పోలీసులు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని కొత్తతండా (పి) గ్రామానికి చెందిన ధరావత్ వెంకన్న, 10 నెలల క్రితం ద్విచక్రంపై వెళ్తుండగా రెడ్మి సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. దానిపై టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పుడు ఫిర్యాదు చేశాడు. దానిపై విచారించి రెడ్మి మొబైల్ ను సెయిర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన టేకులపల్లి పోలీసులు ఆదివారం ఎస్సై సురేష్ వెంకన్నను పిలిపించి ఫోన్ ను ఆయనకు అప్పగించారు.